ANDHRA BHOOMI
SECUNDERABAD, ANDHRA PRADESH

Grams: "BHOOMI"
Phone. Editorial—72127
Office—Three Lines—72126

Regd. H. 309

ఉదయం *

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరా శాస్త్రి

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
1971 ఏప్రిల్ 1 నుంచి

క్యాబినెట్ 249 సెం మీ వరకు సెం మీ	రు	4-00
కంట్రాక్టు 250 సెం మీ 12 నెలలకు		3-00
కంపెనీ టెండర్లు, కోర్టు నోటీసులు		5-00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు సెం మీ	రు	4-00
ప్యానల్స్, క్యాబినెట్	రు	30/-
కంట్రాక్టు 120 ప్యానల్స్ 12 నెలలు	రు	25/-

(సర్చార్జి 10% అదనం)
వివరాలకు : అడ్వర్టైజ్‌మెంటు మేనేజర్

ఆంధ్రభూమి చందా రేట్లు

	స్థానిక పేంటు ద్వారా	పోస్టు ద్వారా	విమానం ద్వారా
ఒక నెలకు	4-20	5-00	5-70
మూడు నెలలకు	12-60	15-00	17-10
అర్ధ సంవత్సరానికి	25-70	30-00	34-20
సంవత్సరానికి	51-35	60-00	68-40

వివరాలకు :- సర్క్యులేషన్ మేనేజర్
"ఆంధ్రభూమి" సికిందరాబాద్ (ఆం ప్ర)

112887

సంపుటి : 13 సంచిక 264 • సికిందరాబాద్ 18—7—1973 బుధవారం • 6 పేజీలు : 14 పైసలు

మాజీప్రధాని నాయకత్వాన ఆఫ్ఘనిస్తాన్‌లో తిరుగుబాటు

రాజు జహీర్‌షా పదవీచ్యుతి: సైనికపాలన విధింపు: సరిహద్దులు మూసివేస్తూ ఉత్తర్వు జారీ

న్యూఢిల్లీ, జూలై 17 (పి.టి.ఐ; యు.ఎన్.ఐ)

మాజీ ప్రధాని సర్దార్ మహమ్మద్ దావూద్ ఖాన్ ఆకస్మికంగా తిరుగుబాటు జరిపి, రాజరికాన్నీ, 40 సంవత్సరాల వయస్సుకల రాజు జహీర్ షా పాలననూ అంత మొందిస్తూ ఆఫ్ఘనిస్తాన్‌ను నేడు రిపబ్లికుగా ప్రకటించారు.

తిరుగుబాటు జరిపి పాలనాధికారాలు కైవసం చేసుకోగానే ఆఫ్ఘనిస్తాన్‌లో సర్దార్ దావూద్‌ఖాన్ సైనిక శాసనం ప్రకటించారు

కాబూల్‌లోని ముఖ్యమైన చోట సైనికులు కాపలాకాస్తున్నదనీ కీలకమైన స్థానాలలో ట్యాంకులు సైతం సిద్ధంగా ఉన్నాయనీ ఇతర వర్గాలద్వారా సమాచారం అందినది

రాజు జహీర్‌షా సోదరి తరఫు బంధువు మహమ్మద్‌దావూద్ తిరుగుబాటు వార్త బయటి ప్రపంచానికి విస్మయం కలిగించింది

వస్తుభావంలో మామూలుగా వార్తలు ప్రసారమయే సమయంలో అంటే నేటి ఉదయం 8—20 గంటలకు సర్దార్‌దావూద్ ఖాన్ ప్రకటనను క్లుప్తంగా కాబూల్ రేడియో ప్రసారం చేసింది

ఆ కాబుల్‌రేడియో ప్రసారం చేసిన ఆదార్తను ఆకాశవాణి సిమ్లా కేంద్రం సేకరించింది

తిరుగుబాటుకు సంబంధించిన సమాచారం అధికారికంగా లభించలేదు తిరుగుబాటు సందర్భంగా రక్తపాతం జరిగిందో, లేదో కూడా సరిగా తెలియలేదు

రాజు జహీర్ షా, రాజకుటుంబీకులు శాంతి నిమిత్తం ప్రస్తుతం రోమ్‌లో ఉన్నారు

దావూద్‌ఖాన్ ప్రకటన పూర్తిభాగానే కాబూల్ రేడియో సైనిక వాద్యసంగీతం ప్రసారం చేసింది. మధ్యలోనే మళ్ళీ ఆ సంగీతాన్ని నిలిపివేసి, దావూద్ ఖాన్ త్వరలో ప్రసంగింపబోతున్నారని రేడియో ప్రకటించింది.

1953వ సంవత్సరంలో దావూద్‌ఖాన్ ఆఫ్ఘనిస్తాన్‌కు ప్రధానిగా ఉన్నట్టు ఆకాశవాణి తెలిపింది

దావూద్‌ఖాన్ రేడియో ప్రసంగం

ఇక ముందు కూడా అలీనవిధానాన్నే ఆఫ్ఘనిస్తాన్ అనుసరిస్తుందని ప్రపంచంలోని అన్ని దేశాలతోటి స్నేహసంబంధాలు కొనసాగించుకొనే విధానాన్ని అనుసరిస్తుందని సర్దార్ దావూద్‌ఖాన్ తన రేడియో ప్రసంగంలో చెప్పారు

ఆయన తమ ప్రసంగంలో ఒక్క పాకిస్తాన్ పేరును తప్ప ఆయన ఈ సందర్భంలో మరేదేశం పేరును ఉదహరించలేదని ఆకాశవాణి తెలిపింది ఒక్క పాకిస్తాన్‌లో మాత్రం పఖ్తునిస్తాన్ సమస్యపై ఇంకా వివాదం అపరిష్కృతంగా ఉన్నదని ఆయన అన్నట్టు ఆకాశవాణి తెలిపింది

దేశభద్రవిషయాలు సొంతాన్నాల రక్షణ ప్రజల హక్కులకు సంపూర్ణ రక్షణలనిచ్చే సిసలైన ప్రజాస్వామిక వ్యవస్థ ఏర్పాటుకు జాతి సార్వభౌమాధికార రక్షణకూ ఈ చర్య అవసరమైనదని ఆ తిరుగుబాటు అవశ్యకతను గురించి ఆయన వివరించారు

దేశ ప్రజల అభ్యున్నతి పొందగలదాసు తన సహచరులూ పదిసంవత్సరాల క్రితం సమర్పించిన పతిపాదనలను రాజు జహీర్‌షా తోసిపుచ్చారని సర్దార్ ఆరోపించారు.

"వ్యక్తిగత పయోజనాలు వర్గ పయోజనాల పాతిపదికగా కల "మహనీయ ప్రజాస్వామిక వ్యవస్థ"ను నెలకొల్పేదని వివర్మిస్తూ రాజు జహీర్‌షా ప్రకటించిన రాజ్యాంగాన్ని ఆయన తోసిపుచ్చారు

'నిరంకుశ పాలన"లో ఆఫ్ఘనిస్తాన్ పూర్తిగా దివాళా తీసేపరిస్థితికి వస్తున్నదని ఆయన అన్నారు

ఇస్లామీయ సూత్రాలకు అనుగుణమైన రీతిలో ఆఫ్ఘనిస్తాన్ ఇకమీదట రిపబ్లిక్‌గా ఉంటుందని దేశంలో తుదనుగుణమైన వ్యవస్థను ఏర్పాటు చేసామనీ సర్దార్ పకటించారు

ఇక ముందు కూడా ఆఫ్ఘనిస్తాన్ అలీన విధానాన్నే అనుసరిస్తుందనీ ఏ సైనిక కూటమిలోనూ చేరదనీ ఆయన ప్రకటించారు

ఒక దేశంపట్ల లేదా ఒక ప్రాంతంపట్ల విరక్తభావంతో ప్రస్తుతిలేదు ప్రజల జాతీయగౌరవాలను, ఆకాంక్షలను ప్రత్యేకంగా తమ ప్రభుత్వం నిలబెడుతున్నదని ఆయన చెప్పారు

ఆ ప్రకటనవెనుక, దేశంలో పరిస్థితి పూర్తిగా ప్రశాంతంగా ఉన్నదని కూడా కాబూల్ రేడియో పదే పదే ప్రసారం చేసింది

సరిహద్దుల మూసివేత

ఆ తిరుగుబాటు జరగగానే పాకిస్తాన్‌తో సహా ఇతర దేశాలతోకల సరిహద్దులన్నిటిలోనూ రాకపోకలను నిలిపివేసారు దేశంలో ఎవరూ ఆయుధాలతో తిరగరాదని నిషేధం విధించినట్టు పాక్ రేడియో తెలిపింది

రాజు జహీర్‌షాకాత్యాంతరం అంటే 1933వ సంవత్సరంలో జహీర్‌షా ఆఫ్ఘనిస్థాన్ సింహాసనాన్ని అధిష్ఠించారు నేడు పదవీచ్యుతుడైన జహీర్‌షా వయస్సు అప్పుడు 19 సంవత్సరాలు మాత్రమే

ఉభయ సభలకల శాసనసభతోకూడిన పార్లమెంటుకు ప్రజాస్వామిక వ్యవస్థను నెలకొల్పుతూ 1964వ సంవత్సరంలో జహీర్‌షా కొత్తరాజ్యాంగాన్ని ప్రకటించారు అయితే, ప్రధానికి సుప్రీంకోర్టు న్యాయమూర్తులను నియమించే అధికారాలను ఆయనే ఉంచుకున్నారు

నేడు అధికారంనుండి తొలగిపోయిన ప్రభుత్వానికి డాక్టర్ మూసావలీ నాయకత్వం వహించారు

40 సంవత్సరాల వయస్సుకల వఫీర్ అమెరికాలోని కొలంబియా లా స్కూల్‌లో చదివారనీ, 1964వ సంవత్సరంలో ప్రకటించిన రాజ్యాంగ రచనలో ఆయన ప్రముఖపాత్ర వహించారనీ ఎ పి ఆర్ ఎస్ తెలిపింది

ఆతరువాత ఈ పి లో రాయబారిగా పనిచేసిన 1971లో డాక్టర్ వఫీర్ నాయకత్వానికల ప్రభుత్వంలో విదేశాంగ మంత్రిగా చేరారు

1972లో ఆయన మాస్కో సందర్శించి సోవియట్ ప్రధాని కొసిగిన్‌తో చర్చలు జరిపారు 'పశ్చిమం"గా ఉన్న ఆఫ్ఘన్—సోవియట్ సరిహద్దు "ఆదర్శ"మైనదని

మిగతా 2వ పేజీలో

ఆఫ్ఘాన్ రాజు ఘనసహాలోచనలు

ఇన్సిబియా ఇటలీ జూలై 17 (పి టి ఐ)

చికిత్స నిమిత్తమై వచ్చిన ఆఫ్ఘానిస్తాన్ రాజు మహమ్మద్ జహీర్‌షా తమ దేశంలో జరిగిన తిరుగుబాటు గురించి తన సంబంధాలతో సంప్రదించారు ఆయన ఇక్కడ ఒక హోటల్‌లో బస చేసున్నారు

నేపుల్స్ ఆసుపత్రిలోగల ఈ దీవికి గత వారం చికిత్స నిమిత్తం ఆఫ్ఘాన్ రాజు వచ్చారు రోమ్‌లోకల ఆఫ్ఘాన్ రాయబార కార్యాలయానికి ఆఫ్ఘాన్ రాజు సలహాదారులు పలుమార్లు ఫోన్‌చేసి తమదేశపు సమాచారాన్ని తెలుసుకున్నారు తమదేశంలో జరిగిన తిరుగుబాటుపై ఆఫ్ఘాన్ రాజు ఎట్టి వ్యాఖ్య చేయలేదు

ఢిల్లీ వర్గాల మౌనం

న్యూఢిల్లీ, జూలై 17 (పి టి ఐ)

ఆఫ్ఘనిస్తాన్ పరిణామాలపై ఇక్కడి అధికార వర్గాలు ఎట్టి వ్యాఖ్యాన చేయలేదు

పరిస్థితి ఇంకా స్పష్టంగా తెలియలేదని అధికార వర్గాల వారు చెప్పారు.

సుప్రీంకోర్టు జడ్జీలుగా భగవతి, కృష్ణయ్యర్ ప్రమాణ స్వీకారం

న్యూఢిల్లీ జూలై 17 (పి టి ఐ)

సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా శ్రీయుతులు పి ఎన్ భగవతి వి ఆర్ కృష్ణయ్యర్ నేడు ఉదయం పదవీ ప్రమాణ స్వీకారం చేశారు

నేడు నిరసన దినం జరుపాలని విజ్ఞప్తి

హైదరాబాద్, జూలై 17 (పి ఎన్ ఎస్)

రాష్ట్ర విభజనకు కేంద్ర ప్రభుత్వం అంగీకరించనందున నిరసనగా ఈ నెల 18వ తేదీన నిరసన ప్రదర్శనలు జరుపాలని సర్వజనాలు ధరించాలని తెలంగాణ ప్రజలకు ప్రజాసమితి అధ్యక్షులు వి సత్యనారాయణరెడ్డి నగర శాఖ అధ్యక్షులు సీతల్‌సింగ్ లక్కడీ నేడు విజ్ఞప్తిచేశారు

రాష్ట్ర సమస్యపై చెన్నారెడ్డితో బ్రహ్మానందరెడ్డి చర్చలు

హైదరాబాద్ జూలై 17 (పి టి ఐ యు ఎన్ ఐ)

రాష్ట్రసమస్యపై వివిన్నవర్గాలకు కాంగ్రెస్ నాయకులతో గత వారం రోజులుగా చర్చలు జరుపుతున్న ఫెడరేషన్ కమిటీ చైర్మన్ కాసు బ్రహ్మానందరెడ్డి నేడు ఇక్కడ తెలంగాణా కాంగ్రెస్ ఫోరమ్ అధ్యక్షుడు చెన్నారెడ్డితో సమావేశమైనారు

మాజీమంత్రి శ్రీ పి పురుషోత్తమరెడ్డి తమ నివాసభవనంలో విందు ఏర్పాటు చేసిన సందర్భంలో ఆ నాయకులిరువురు సమావేశమై గంటసేపు చర్చలు జరిపారు తెలంగాణ ప్రాంతానికి చెందిన పార్టీ నాయకులలోని కాసన సభ్యులూ శ్రీ బ్రహ్మానంద రెడ్డికి సన్నిహితులైన వారు కూడా అందిందుకు హాజరైనారు

ఆ నాయకులిరువురూ తమ చర్చల గురించి వెల్లడించడానికి నిరాకరించారు

"మేము సమావేశమై చర్చలు జరిపి రాష్ట్ర పరిస్థితి సమీక్షించాము ఎట్టి దాపరికం లేకుండా పరస్పరం అభిప్రాయాలు తెలుపుకున్నాము" అని మాత్రమే వారు చెప్పారు

గతానుభవం కృష్ణా, రాష్ట్ర విభజన ఒక్కటే శాశ్వత పరిష్కారమార్గంగా కనిపిస్తున్నదని శ్రీ బ్రహ్మానంద రెడ్డికి నేడు చర్చలలో డాక్టర్ చెన్నారెడ్డి చెప్పినట్టు తెలుస్తున్నది

శ్రీ బ్రహ్మానందరెడ్డి రేపు తిరిగి ఢిల్లీ వెళుతున్నారు ప్రధానికి ఆయన తమ అభిప్రాయం చెప్పగలరని భావిస్తున్నారు

త్రివేంద్రం సమీపాన మార్క్సిస్టువార్యకర్తలపై బాష్పవాయు ప్రయోగం

త్రివేంద్రం జూలై 17 యు ఎన్ ఐ

ఇక్కడకు 86 కిలోమీటరు దూరంలోగల చిరాయి కిల్ తాలూకా ఆఫీసులో పొచ్చుకురావడానికియత్నించినమార్క్సిస్టు పార్టీ కార్యకర్తలను చెదరగొట్టేందుకు పోలీసులు బాష్పవాయు ప్రయోగం జరిపారు

శ్రీమతి కె ఆర్ గౌరి, శ్రీయుతులు కె వి శ్రీధర్ మున్నగు నాయకులు అధ్యక్షత మార్క్సిస్టుపార్టీ కార్యకర్తలు దరఖాస్తులు పెడుగుదలవల్ల నిరసనగా తాలూకా ఆఫీసు ఎదుట ధర్నా జరపడానికి వచ్చినట్టు అధికార వర్గాలవల్ల తెలిసింది

అయితే కార్యకర్తలు తాలూకా ఆఫీసులోనికి చొచ్చుకురావడానికి యత్నించగా పోలీసులు నిరోధించారని అధికార వర్గాల వారు చెప్పారు దీనితో ప్రదర్శకులు తాలూకా ఆఫీసుపైన పోలీసులపైన రాళ్ళు విసరడం ప్రారంభించారని అధికారులు చెప్పారు

ప్రదర్శకులు ఉద్రేకులయి పరిస్థితి విషమించడంతో పోలీసులు బాష్పవాయు ప్రయోగం జరిపారని అధికారులు తెలిపారు

జైపూర్‌లో మళ్ళీ బాష్పవాయు ప్రయోగం

జైపూర్ జూలై 17 యు ఎన్ ఐ

రాజస్థాన్ ప్రభుత్వోద్యోగుల సమ్మె సందర్భంగా దౌర్జన్య చర్యలకు తలపడిన జనసమూహాలను చెదరగొట్టే నిమిత్తం పోలీసులు నేడు లాఠీలు బాష్పవాయువు ప్రయోగించారు

మొత్తం 137 మందిని పోలీసులు అరెస్టు చేసారు

బొంబాయిలో 450 మంది జవుళి కార్మికుల అరెస్టు

బొంబాయి జూలై 17 (యు ఎన్ ఐ)

చెక్‌చెల్ మిల్లులు వారంలో అన్ని రోజులు పనిచేయాలన్న పతిపాదన పట్ల వ్యతిరేకంగాను సెలవుల విషయంలోను సాగిస్తున్న ఆందోళన సందర్భంలో నేడు ఇక్కడ 450 మంది చెక్‌చెల్ కార్మికులు అరెసయినారు కమ్యూనిస్టు నాయకత్వంలోగల ముంబెగిర్ని కామ్‌గార్ యూనియన్ ఈ ఆందోళనను నిర్వహిస్తున్నది

తమకు పని కేటాయించాలని కోరుతూ వేలాదిమంది కార్మికులు చెక్‌చెల్ మిల్లుల గేటువద్ద గుమిగూడగా పోలీసులు వారిని అరెస్టు చేసారు

పలుసమస్యలపై ప్రధానితో అమెరికా రాయబారి చర్చలు

న్యూఢిల్లీ జూలై 17 (యు ఎన్ ఐ)

ఇక్కడి అమెరికా రాయబారి మొయినిహాన్ నేడు ప్రధాని ఇందిరాగాంధీతో సమావేశమై వాణిజ్యరంగంలో ఉభయదేశాల భావిసంబంధాలగురించి పి ఎల్ 480 నిధులగుంచి చర్చలు జరిపారు

భారతదేశానికి ఆహారధాన్యాలు సరఫరా చేసే విషయంకూడా పసావనకు వచ్చిందని ఆ చర్చలగురించి పతికా విలేకరులకు వివరిస్తూ అమెరికా రాయబార కార్యాలయ ప్రతినిధి చెప్పారు అంతకుముందు వివరించడానికి ఆయన నిరాకరించారు

గడిచేసేపు జరిగిన ఆచర్చలు నిర్మాణాత్మకమైన రీతిలో స్నేహపూర్వకంగా సాగాయని మొయినిహాన్ చెప్పారు

అమెరికా నాయకులలో సంప్రదించి వచ్చిన మొయినిహాన్ అభ్యర్థనపైనే ఆ సమావేశం జరిగింది

గత మార్చిలో ప్రధానితో ఆయన సమావేశమైనప్పటినుండీ ఉన్న పలుసమస్యలపై చర్చ జరిపే నిమిత్తం వేడిసమావేశ జరిగింది

పి ఎల్—480 నిధులసమస్యపై ఉభయ దేశాల అధికారుల మధ్య ఇక్కడ చర్చలు జరగడానికి వేడి సమావేశంతో మార్గం సుగమమైనదనీ రాయబార కార్యాలయ ప్రతినిధి చెప్పారు ఆ చర్చలకు అమెరికానుండి ఉన్నతాధికారి వచ్చే అవకాశం లేదు ఇక్కడి రాయబార కార్యాలయాధికారులే త్వరలో చర్చలు జరుపుతారు

సాంకేతికరంగాలలో గత 21 సంవత్సరాలుగా భారత దేశానికి సహాయం అందజేసున్న కార్యక్రమాన్ని మరిగించే విషయంపై కూడా శ్రీమతి ఇందిరా గాంధీతో మొయినిహాన్ చర్చలు జరిపారు

పి ఎల్ 480 నిధుల సమస్యే తొలుత పరిశీలనకు వచ్చింది ఆ పథకం కింద 2600 కోట్ల రూపాయలు విలువ ఉన్నట్టు అందరూ వేశారున్నారు అసోమ్ములో అమెరికా కాకా కింద రంధ్ర బ్యాంకులో 885 కోట్లరూపాయలుఉన్నది మిగతాసొమ్మును భారత పభుత్వానికి అప్పుగా ఇచ్చారు వానిలో అర్థికంగానే కాక ఆ సమస్య రాజకీయ రూపం కూడా ధరించింది

అమెరికా అంతర్జాతీయాభివృద్ధి సంస్థ ద్వారా సాంకేతిక సహాయ పథకం కింద వివిధ సాంకేతిక వైద్య వ్యవసాయ విశ్వవిద్యాలయాలలోసహా పలు సంస్థలు ఏర్పాటుకు అమెరికా తోడ్పడింది

ఆ కార్యక్రమాన్ని ముగించడమంటే సహాయం అపివేయడం కాదనీ అయితే, భారత సహాయక సంస్థ తదితర రాబడిద్వారా ఇక ముందు అభివృద్ధి కార్యక్రమాలకు తోడ్పాటు లభించగలదనీ రాయబార కార్యాలయ పతినిధి చెప్పారు

అభివృద్ధి కార్యక్రమాలలో ఇకముందు ఉభయదేశాల మధ్య సహకారం ఏ రీతిలో ఉండాలనేదాని గురించికూడా మొయినిహాన్ చర్చించారు

ఆర్థిక, వాణిజ్య రంగాలలో ఉభయ దేశాల మధ్య సంబంధాలను మరింత పటుతరం చేసుకోవడానికి కలం మార్గాలు గురించి కూడా పరిశీలన జరిగింది

ఉభయ దేశాలకు సంబంధించిన ఆ కార్యక్రమాలు ఏ పద్ధతిలో ఉండాలనే దానిని గురించి ప్రధాని ఇందిరాగాంధీ తమ అభిప్రాయాలు సూచించారు

పి ఎల్ 480 నిధుల సమస్యపై ఆర్థిక మంత్రి చవాన్‌తో మొయినిహాన్ పభృతులు ఈవరకే చర్చించారు సామరస్యపూర్వకంగా ఈ సమస్యను పరిష్కరించుకోవాలనేది తమ పభుత్వ అభిమతమని మొయినిహాన్ ఇంతకుముందే సూచించారు.

ఇంతపెద్ద ఎత్తున పేరుకుపోయిన ఈ రూపాయి విలువను ఏ యోధంలోకి తెస్తే ద్రవ్యోల్బణం పెరుగుతుందని అందువల్ల దాదాపు అలాగే చెలామణిలోకి రాకుండా నిలిపివేసే ఉద్దానీ పి ఎల్ 480 నిధులపై 1968లో ఖోసోకమిటీ సూచించింది మార్షల్ ప్లాన్ కింద పశ్చిమ దాత్యాలకు సహాయంగా ఇచ్చిన నిధి విషయంలో దేనినట్టుగానే ఈ నిధులనుకూడా మాఫీ చేయవచ్చునని అమెరికా ప్రభుత్వాన్ని కోరడ మంచిదనే అభిప్రాయం ఇటీవల భారత అధికార వర్గాలలోకలిగింది

ఆ నిధులను మాఫీ చేయడానికి అమెరికా సుముఖంగా లేదు మాఫీచేసే బదులు భారతదేశంలోనే కొన్ని పథకాలపై ఆ నిధి వినియోగించడానికి అమెరికా సంసిద్ధత ప్రకటించింది

ప్రస్తుత ఆలోచనా ధోరణి ప్రకారం ద్రవ్యోల్బణానికిదారితీయని మారాని కితేనే పదుకం అంగీకరించేటు కనిపిస్తున్నది

పి ఎల్ 480 పథకం కింద కానీమరో దాని కింద కానీ ఇక రాయితీలపై ఆహార ధాన్యాల దిగుమతి ఉండబోదని అక్కడి వర్గాలవారు చెప్పారు

విమానం కూలిన సంఘటనపై విచారణ పార్టీ

న్యూఢిల్లీ, జూలై 17 (పి టి ఐ)

గత మే నెల 31వ తేదీన ఢిల్లీ సమీపాన బోయింగ్ విమానం కూలిన సంఘటనపై విచారణకు ఏర్పాటైన వ్యాయస్థానం పూర్తి అయింది

వచ్చేవారం ఆన్యాయస్థానం తన నివేదికను పభుత్వానికి సమర్పించగలదని భావిస్తున్నారు

వచ్చే సోమవారం పారంభం కానున్న సమావేశాలలో పార్లమెంటుకు ఆ నివేదిక సమర్పించవచ్చని భావిస్తున్నారు

బంగ్లాదేశ్‌కు అల్జీరియా మారిటానియా, ట్యునీసియా గుర్తింపు

అల్జీర్స్, జూలై 17 (పి)

బంగ్లాదేశ్‌ను గుర్తిస్తున్నట్టుగా అల్జీరియా ట్యునీసియా మారిటానియా నిన్న ఒకేసారిగా ప్రకటించాయి

ఎగుమతి వైద్యకళాశాలల్లో పెంచే సీట్లలో కూడా ప్రతిభనుబట్టి అడ్మిషన్లు

కేంద్రమే వ్యయాన్ని భరించుతుందని అధికార ప్రతినిధి వివరణ

హైదరాబాద్ జూలై 16 (పి టి ఐ)

హైదరాబాదు నగరంలో కలరెడు ప్రయివేటు వైద్యకళాశాలలో ఈ సంవత్సరం అదనంగా ఏర్పడియున్న ఏబది సీటులో పతిభను బట్టి విద్యార్థులను చేరుకు టానికి రాష్ట్రంలోని అన్ని పాంతాల వారు ఈ సీట్లలో చేరడానికి అర్హులని అధికార వర్గాలు నేడు స్పష్టం చేశాయి

అదనంగా ఏబది సీట్లను ఏర్పరచడం తో ఈ రెండు వైద్యకళాశాలలలో మొదట సంవత్సరంలో చేర్చుకొనే విద్యార్థుల సంఖ్య 300 నుండి 350కి పెరుగుతుంది

ఈ సీట్లను పెంచడం వల్ల అయ్యే మొత్తం ఖర్చును పది లక్షల రూపాయలు భారత పభుత్వం భరించుతుంది

వరంగల్‌లోని పయివేటు కళాశాలయిన కాకతీయ మెడికల్ కాలేజిలో సీట్లను 150 నుండి 110 కి తగ్గించడానికి రాష్ట్రంలోని వైద్యకళాశాలలో సీటను పెంచడానికి ఎటువంటి లేదని ఇండియన్ మెడికల్ కౌన్సిల్ సలహాపై వరంగల్ కాలేజీలో సీటను తగ్గించవలసి వచ్చినదని అధికార పతినిధి తెలిపారు

వరంగల్‌లో వైద్య విద్యాలోదిన కొత్త కాలేజీ తక్కువగా ఉన్నదున ఇండియన్ మెడికల్ కౌన్సిల్ సీట్లు తగ్గించవలసి సలహా ఇచ్చినది దేశంలోని మరికొన్ని ఇతర ప్రయివేటు కళాశాలల విషయంలో కూడా మెడికల్ కౌన్సిల్ ఇదే సలహాలే ఇచ్చినది లోపాల సౌకర్యాలు మెరుగయిన తర్వాత వరంగల్ వైద్యకళాశాలలోని సీటను పెంచుతారు

అంటే వరంగల్‌లోని వైద్యకళాశాలలో సీట్ల పెంచడానికి ఎటువంటి లేదని ఇండియన్ మెడికల్ కౌన్సిల్ సలహాపై వరంగల్ కాలేజీలో సీటను తగ్గించవలసి వచ్చినదని అధికార పతినిధి తెలిపారు

విద్యుచ్ఛక్తి ఉత్పాదన మెరుగైనందున నిర్బంధాల సడలింపు

(ఆంధ్రభూమి పతినిధి)

హైదరాబాద్ జూలై 17

రామగుండం 'బి' విద్యుచ్ఛక్తి కేంద్రం నుండి విద్యుదుత్పాదన ప్రారంభం కావడం జల విద్యుచ్ఛక్తి కేంద్రాల రిజర్వాయర్లలో నీటిమట్టం పెరుగడం దృష్ట్యా రాష్ట్ర పభుత్వము విద్యుచ్ఛక్తి వినియోగంపై ఉన్న నిర్బంధాలను సడలించినది

సూలుమిల్లులు, రీసైనరీలు సిమెంట్ పరిశమకు సంబంధించి విద్యుచ్ఛక్తిపరంగా విధించిన పరిమితులను పభుత్వం తొలగించినది కీలకమైన ఈపరిశమలో ఉత్పత్తి పెరుగడానికి పభుత్వం తీసుకున్న ఈ చర్య దోహదం కాగలదు

సినిమా ప్రదర్శనలపై ఉంచిన నిర్బంధాలను తొలగించడమైనది సినిమా థియేటర్లకు ఇస్తున్న విద్యుచ్ఛక్తికోటాను మీ చదువుతూ అని రోజుకు ఎన్ని ప్రదర్శనలనైనా ఇవ్వవచ్చును

దుకాణాలు వ్యాపార సంస్థలు రాత్రి 8 గంటల వరకు విద్యుచ్ఛక్తిని వాడుకొనవచ్చును విద్యుచ్ఛక్తికోత్తు సరఫరాదేయని విద్యుచ్ఛక్తిని వాడుకొనని పక్షంలో రాత్రి 8—30 వరకుకూడా దుకాణాలు వ్యాపార సంస్థలు పని చేయవచ్చును

ఇంకా విద్యుచ్ఛక్తి సరఫరా పరిస్థితి పూర్తిగా సంతృప్తికరంగా లేనందున విద్యుచ్ఛక్తి వినియోగదారుల కొత్త పొదుపుగానే వ్యవహరించడం తగునని ప్రభుత్వ కోరుతున్నది.

అలహాబాద్ హైకోర్టులో రాజ్‌నారాయణ్ దరఖాస్తుల కొట్టివేత

అలహాబాద్, జూలై 17 (పి టి ఐ)

లోకసభకు జరిగిన గత అర్థాంతర ఎన్నికలలో రాయ్‌బరేలి నియోజకవర్గం నుండి శ్రీమతి ఇందిరాగాంధీ ఎన్నికవడం చెల్లనేరదని పెట్టుకున్న ఎన్నికల దరఖాసును పురస్కరించుకొని సోషలిస్టు నాయకుడు రాజ్‌నారాయణ్ పెట్టుకున్న రెండు దరఖాసులను అలహాబాద్ హైకోర్టు నేడు నిరాకరించినది

రాయ్‌బరేలి నియోజకవర్గంనుండి ఓడిపోయిన రాజ్‌నారాయణ్ గత ఎన్నికలలో శ్రీమతి గాంధీ అవినీతి పద్ధతులను అనుసరించినదని ఎన్నికల దరఖాస్తు పెట్టుకున్నారు తర్వాత మరో రెండు దరఖాసులను హైకోర్టుకు పెట్టుకున్నారు

ఈ ఎన్నికల సందర్భంగా శ్రీమతి గాంధీకి తాము కొన్ని పన్నులు చేయగా అమె తన ఎన్నికల ఏజంటు అయిన జగజీవన్ రామ్‌బేద్వారా సమాధానాలు ఇచ్చినదని అమెయే స్వయంగా సమాధానాలు ఇవ్వాలని రాజ్‌నారాయణ్ ఒక దరఖాసులో కోరాడు రెండవ దరఖాసులో ప్రధాని నిర్వహించిన న్యాయమూర్తి గురించి పశ్నించాడు ఈ రెండు దరఖాసులను న్యాయమూర్తి జగన్ మోహన్ లాల్ త్రివేది కొట్టివేశారు

బ్రెజ్నేవ్, ఇందిర, బ్రాంట్‌లతో నిక్సన్ ఏకాంత చర్చల టేపరికార్డ్ చేసిన ఉదంతం

వైట్‌హౌస్‌లో నిగూఢఎలక్ట్రానిక్ సాధనాలపై వాటర్‌గేట్ విచారణలో వెల్లడి

వాషింగ్టన్, జూలై 17 (ఎ పి)

వైట్‌హౌస్‌లోని నిక్సన్ కార్యాలయ మందిరాలలో సెనేట్ రహస్య సంభాషణలను వినడానికి రికార్డు చేయడానికి ఉపకరించే ఎలక్ట్రానిక్ నిఘా పరికరాలను సుమారు మూడు సంవత్సరాల కితమే అమర్చినట్టు ఓవేట్ వాటర్ గేట్ ఏర్పాటు అధికారులకు నిన్న ఒక సాక్షి వెల్లడించారు

సోషల్ డమ్యూనిస్టు పార్టీ అధినేత బ్రెజ్నేవ్ పశ్చిమ జర్మనీ ప్రభుత్వాధినేత విల్లీ బ్రాంట్ భారత పధాని శ్రీమతి ఇందిరా గాంధీ అధ్యక్షుడు నిక్సన్‌తో ఏకాంతంగా చర్చలుజరిపినప్పుడు సెనేట్ ఈ ఎలక్ట్రానిక్ నిఘా పరికరాలు ఆ గదులలో నిగూఢంగా అమర్చబడిఉన్నాయి

గత రెండు సంవత్సరాల కాలంలో వైట్‌హౌస్‌లో నిక్సన్ జరిపిన చర్చలన్నీ టేప్ రికార్డు చేయబడినాయని నిక్సన్ మాజీ సహాయాధికారి తెలిపారు

నిగూఢమైన స్థలాలలో ఉంచిన రికార్డింగ్ సాధనాల ద్వారా నిక్సన్ సంభాషణలు టేపరికార్డు అయినాయని నిక్సన్ తరపు పత్యేక న్యాయవాది వైట్‌బర్ట్ హార్సు తర్వాత దుపపరిచారు

అట్టి రికార్డింగ్ ఏర్పాటున్నయం మాకాన వాటర్ గేట్ నేరాలను కప్పిపుచ్చడం గురించి నిక్సన్‌కు తలసున్న జాన్‌డీన్ ఆరోపణకు అది రుజువు కాలేదని వైట్‌హౌస్ వర్గాల వారన్నారు ఇటీవల బ్రెజ్నేవ్‌తో నిక్సన్ జరిపిన చర్చలు కూడా రికార్డు అయినవాని పశ్నించగా దానివల్ల శిలేపీలేమీకాని మిత్ర దేశాలతో సంబంధాలకు హాని కలుగగలదని వైట్‌హౌస్ అధికార పతినిధి తెలిపారు

వైట్‌హౌస్ మాజీ ఉద్యోగి పికేట్

(మిగతా 2వ పేజీలో)

ఏజెంటు కావలెను

అదిలాబాద్ పట్టణంలో మా పత్రికలు "దక్కన్ క్రానికల్" మరియు "ఆంధ్రభూమి"ని తమ సంపూర్ణ బాధ్యతపై విక్రయించుటకు ఏజంటుగా పనిచేయుటకు విద్యావంతుడైన ప్రముఖుడగు వ్యక్తికావలెను ఇతర వివరాలకు సర్క్యులేషన్ మేనేజర్ "ది దక్కన్ క్రానికల్" 36-నరోజీ నీడు రోడ్ సికిందరాబాద్-500003కు వ్రాయండి

పంచాంగం

బుధవారం, జూలై 18

శ్రీ సిద్ధి చాంద్రమాన ప్రమాదినామ సంవత్సర మాస కృష్ణ తదియ రాత్రి గం 10-16 నిం॥ వరకుతదుపరి చవితి ధనిష్ఠ పాయంత్రం గం 6-56 నిం॥వరకు తర్వాత శతభిషం వర్జ్యం రాత్రి గం 2-34 నిం॥ నుండి గం. 4-16 నిం॥ వరకు

దినమంతయూ సర్వసాధారణముగా శుభము

ఉదయము కొత్త వ్యాపారముల ప్రారంభమునకూ, ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ, స్పెక్యులేషన్‌కూ క్రీడారంగ సంబంధ విషయములకూ, గృహ నిర్మాణమునకు మార్పులకూ, బంధు మిత్రులనుండి సహాయాపేక్షకు శుభము

మధ్యాహ్న పాయం సమయముల వ్యాపారసంబంధములకూ, సంగీత, నాటక చలనచిత్ర రంగసంబంధ విషయములకూ గృహనిర్మాణమందు మార్పులకూ, ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ, స్పెక్యులేషన్‌కూ, బహిరంగ సభలకూ శుభము.

వ్యాపారరంగం:- వెండి బంగారములు, యథాతథముగా నుండును నూనెలు నూనెగింజలు, ప్రత్తి, జనపనార, ధర హెచ్చును

ఆంధ్రభూమి

బుధవారం జూలై 18, 1973

ఘూర్జర ఉపాఖ్యానమందలి నీతి

ప్రశాంతకారాలలోనూ రసికావతంసుడైన శ్రీకృష్ణుడు జన్మించి, విభవంగా జీవించిన ప్రాంతం ఘూర్జరం:- దాన్నే నేడు గుజరాత్ అంటున్నాము:- [అక్కడే గాంధీ జన్మించారనేది పూర్తిగా మరిచిపోవడం చాలా అవసరం] ఇటీవల గుజరాత్ రాజకీయాలలో—అనగా అధికారపార్టీ కాంగ్రెస్ రాజకీయాలలో—నేతలూ నాయకులూ రకరకాల అవతారాలు మార్చారనేది బుధజన విధేయులందరికీ సువిదితం:- శ్రీ చిమన్‌భాయ్ పటేల్ అనే నాయకోద్దండుడు రాజకీయ వ్యూహా చాతుర్యంలో కాంగ్రెస్ అధిష్ఠాన వర్గాన్ని సైతం వణికించి, నిరస్త్రీలను చేసి, రాష్ట్ర కాంగ్రెస్ లెజిస్లేచర్‌పార్టీకి నాయకుడిగా పోటీ ఏర్పాటు చేయించి, అందులో విజయంసాధించి, పార్టీ నాయకుడై, ముఖ్యమంత్రి పదవి చేబడుతున్నారు:- కాంగ్రెస్ పార్టీ యిటీవలి చరిత్రలో యిదొక వినూత్న, విలక్షణ పట్టం:- అధిష్ఠాన వర్గానికి కొత్త అనుభవం:- పెద్దల మాట చెల్లలేదు:- శాసన సభ్యులలో అత్యధికుల మెదలువంచి తన నాయకత్వాన్ని అంగీకరింపజేయడంలో శ్రీ చిమన్‌భాయ్ తన ప్రతిభ నిరూపించి, మొత్తంమీద ఘటికుడుగా బైటపడ్డారు. చిమన్‌భాయ్‌గా రాణించగలరుగాని, సమర్థుడైన ముఖ్యమంత్రిగా ఎంత వరకు భాసించగలడు ఇకమీదట తెలియాలి నేడు కాంగ్రెస్ పార్టీలో ప్రతిరాష్ట్రం కోసం పొడుచూపుతున్న లుకలుకలదృష్ట్యా చిమన్‌భాయ్ విజయం అంటిపెట్టున్న సందేశం ఏమిటో అధిష్ఠాన వర్గంవారు సావధానంగా కూడా అర్థం చేసుకోవాలి. ఢిల్లీ పెద్దలకు వందిమాగధుల స్తోత్రాలు వినిపిస్తాయేగాని, హితవరుల నయబోధలు వెగటుగా ఉంటాయి. వాళ్ళనలు హితవరులను దగ్గరకు రానివ్వరు. క్రిందటి జనవరి ఎన్నికల అనంతరం అధిష్ఠానవర్గంవారు ముఖ్యమంత్రుల ఎంపిక విషయంలో అనుసరించిన విధానం వెడిసి కొట్టిందని ప్రతి శాస్త్రమూ నేడు ఎలుగెత్తి చాటుతున్నది బహుళ వైపల్యాలనుండి ఎట్టకేలకు ఒక చిమన్‌భాయ్ ఉద్భవించడం సహజమూ, సంతోషకరమూ. మితిమీరిన అధికారాన్ని గుప్పిట్లో పెట్టుకుని ఇంతవరకూ అయా రాష్ట్రాల నాయకత్వాలకు నుగ్గీ వాజ్ఞలు నెత్తిపై రుద్దుతున్న అధిష్ఠాన వర్గానికి చిమన్‌భాయ్ విషయంలో భంగపాటు ఎదురైంది. అగ్రనాయకులే మెట్లుదిగి తన వరతులకు అంగీకరించాలని ఆయన పట్టుబట్టి, పంతం నెగ్గించుకున్నారు. దానికోసం ఆయన అవలంబించిన విధానాలూ, మెజారిటి బలాన్ని ప్రోగుచేయడంలో ఉపయోగించిన చిట్కాలూ నిర్మలమైనవా, కావా అనేది విషయాంతరం. నిర్మలంకావు నిజమే, కాని తక్కినవాళ్ళు మాత్రం సాలగ్రామాల వంటి నిష్కల్మష మూర్తులా? అనహజమైన కాన్సెన్సస్" పద్ధతిని అధిష్ఠానవర్గం బలవంతం చేస్తే చతురోపాయాలతోనూ శ్రీ చిమన్‌భాయ్ పోటీ ఏర్పాటు చేయించి, అందులో తనకు విజయం లభించడానికి కావలసిన కట్టుదిట్టాలు చేసుకున్నారు ఇంతమంది మెదలూ, చేతులూ వంచి వాళ్ళను ఆయన లొంగదీసుకుంటే తప్పేముంది? ప్రసిద్ధులందరూ చేస్తున్న పనేఅది. అధిష్ఠానవర్గ దృష్టిలో ఆయన నెగ్గడమే ఆయన చేసిన అపరాధం కావచ్చును కాని, అగ్రనాయకులు ఆయనని భరించక తప్పదు శ్రీ స్వరణ్‌సింగ్‌కంటె కాకలు తీరిన భీష్మాచార్యుడే చిమన్‌భాయ్‌తో వేగలేక ఓటమిని అంగీకరించాడు, వోటింగ్ అనంతరం బ్యాలట్ పెట్టెను శ్రీ సింగ్‌గారు ఖేరుగా ఢిల్లీ తీసుకువెళ్ళి అక్కడ లెక్కించడం కేవలం ఉత్కోష మాత్రమే. అంతకంటె ఎక్కువ అక్కసుతీర్చుకోవడానికి ఆయనకు మార్గం స్ఫురించలేదు. ఫలితం తెలియడంకోసం రెండు రోజులు భరించిన గుజరాత్ నాయకులకు దుర్భర మనిపిస్తే, చిమన్‌భాయ్ విజయం అగ్రనాయకులకు దుర్భరమనిపించింది. అంతే వ్యత్యాసం.

శాసన సభ్యులు తమ నాయకుడిని స్వేచ్ఛాయుతమైన పోటీ ద్వారా ఎన్నుకొనే పద్ధతిని శ్రీ చిమన్‌భాయ్ పునరుద్ధరింపజేయగలిగారు ఆ విధంగా తక్కిన రాష్ట్రాలవారికి కూడా మున్ముందు ఒక మార్గం చూపించారు సంఘటన తక్కినచోట్ల పునరావృతమవుతుందా? చెప్పలేము నాలుగు కాలాలపాటు చిమన్‌భాయ్‌గారు ముఖ్యమంత్రిగా నిలదొక్కుకోగలుగుతారా? వేచిచూస్తేగాని తెలియదు. చిమన్‌భాయ్‌గారు స్వాతంత్ర్య పోరాటంనాటి నాయకుడు కాదు. నలభై నాలుగు సంవత్సరాల వయస్సుగల చిమన్‌భాయ్ ఇటీవలి తరం నాయకుడు తామ్ర పత్రాల బాపతుకాదు. అనగా వృత్తి రాజకీయ నేత. అంటే ఏవేవో ఆదర్శాలు పట్టుకుని వ్రేలాడే రకంకాదు పోనీ, ఇటీవల అధిష్ఠానవర్గంవారు విశ్వామిత్ర సృష్టి చేసిన ముఖ్యమంత్రుల కోవకు చెందుతారా అంటే అదీ కాదు ఆయనకు బుర నిండా వ్యూహాలు ఉన్నాయి. గుండెనిండా కోర్కెలు ఉన్నాయి. పటేల్ కులానికి చెందిన ఆయనకు తన కులంవారి మద్దతు బహుళంగా ఉందని వినికిడి శాసన సభ్యులని కూడగట్టుకునే చతురతా, కులంవారిదే సహకారం—వాటితో కుర్చీలో సుస్థిరంగా కూర్చోవచ్చును. ఐతే, ఈ గుణాలను అనుకూలతలనూ వంతరించుకున్న నాయకుడు ముఖ్యమంత్రిగా తన బాధ్యతలను నిర్వహించడంలో రాష్ట్ర తోముఖ ప్రయోజనాలను సాధించడంలో ఎంత వరకు కృషి చేయగలడనేది ఆలోచనీయాంశం

ముఖ్యమంత్రుల్ని దించి, మంత్రివర్గాలను కూలదోసే అపూర్వ కళలో కూడా ఆయన ప్రసిద్ధుడని తెలుస్తున్నది. లోగడ రెండు మంత్రి వర్గాలను ఒక్క చేతిమీదుగా ఆయన కూల్చి పారవేసాడు. అంతటి ఘనుడన్నమాట ఇంత జరిగాక ఆయనను అధిష్ఠానవర్గం నమర్థించి, అవిధంగా తమవాడుగా మలచడానికి ప్రయత్నిస్తుంది. ఎంచేతంటే మరొక గత్యంతరంలేదు తమమాట చెల్లించుకోవాలనే ప్రయాసలో అలసిపోయారు. ఇదంతా నిజమేగాని ఇవాళ విషాద గుజరాత్‌కు ఎలాంటి ముఖ్యమంత్రి కావాలి? అదీ ముఖ్యాంశం ప్రతిపెత్తందారు ఘటికుడూ ప్రజలను ఆదుకుని వాళ్ళ సమస్యలు తీర్చగలిగే దక్షుడు కానేరడు. వాంఛనీయుడైన ముఖ్యమంత్రికి కారుణికదృష్టి, మానవత్వమూ, కొన్ని కనీస నైతిక విలువలవట్ట అచంచల విశ్వాసమూ, ప్రజల్ని ఉత్తేజ పరచి, వాళ్ళఅభిమానాన్ని చూరగొనగలిగే శక్తివిధిగా ఉండితీరాలి. కేవలం సమర్థుడైన పరిపాలకుడైనంతమాత్రానదాలదు. కాస్తంతపరిపాలనానుభవంసంపాదించిన బాయింట్ సెక్రటరీ కూడా ప్రభుత్వం యంత్రాంగాన్ని నడిపించగలడు ముఖ్యమైనది యంత్రాంగంకాదు. ప్రజలూ, వారిదైనందిన సమస్యలూ గాధలూ, బాధలూ—అవీ ముఖ్యం వాటికోసం తహతహలాడే నాయకుడు నిజమైన ముఖ్యమంత్రి అనిపించుకొంటాడు రాజకీయ చదరంగపు చెత్తులూ, వ్యూహాలూ, చిట్కాలూ నేర్చుకొని, పదవిని కాపాడుకొన్నంతమాత్రాన ప్రజలకు వొరిగేదేమీ లేదు. చిమన్‌భాయ్‌పటేల్ విజయోపాఖ్యానం గురించ వలసిన అవసరం గుజరాత్ ప్రజలకంటే ఢిల్లీ పెద్దలకు ఎక్కువ ఉంది. ఆయన విజయం ద్వారా అధిష్ఠాన వర్గానికి ఒక గుణపాఠం నేర్చుకొనే అవకాశం దొరికింది నెహ్రూకాలంనాటి పద్ధతినే పునరుద్ధరించడం అన్ని విధాలా శ్రేయస్కరమని అధిష్ఠాన వర్గానికి గట్టిగా జ్ఞాపకం చేయగలిగారు శ్రీచిమన్‌భాయ్. తన హయాములో పండిత నెహ్రూ ఎన్నడూ రాష్ట్రాలమీద బలవంతంగా తనకు నచ్చిన తనకు కావలసిన ముఖ్యమంత్రులను రుద్దలేదు. నాయకత్వాలకు పోటీలను ఆయన అనుమతించారు. రాష్ట్రసాయిలో నాయకులు తమ వ్యక్తిత్వాన్ని పెంచుకోవడానికి,వికసించడానికి అవకాశమిచ్చేవారు పోటీలవల్ల ప్రమాదాలు లేకపోవడమటుంచి, సత్ఫలితాలు వసాయనే నంగతి నెహ్రూకు తెలుసును బలం సంతరించుకున్న నాయకుడు రాజకీయ సుస్థిరతను నిలబెట్టగలడు ఆ విధంగా రాష్ట్రాలలో స్తోమత పెంచుకుని దేశదృష్టిని ఆకర్షించిన ముఖ్యమంత్రుల్ని ఆయన కేంద్రానికిఆహ్వానించి మంత్రులుగా నియమించేవారు తద్వారా కేంద్రానికి పుష్టి చేకూరేది. రాష్ట్ర నాయకులకూ విస్తృత అవకాశాలు లభించేవి. అలా కాకండా తూకంలేని మరుగుజ్జు కేంద్ర మంత్రుల్ని రాష్ట్రాలకు ముఖ్యమంత్రులుగా బట్వాడా చేస్తే ఎలాంటి విషఫలితాలు వచ్చాయో ఇటీవల అనుభవ పూర్వకంగా రుజువైంది అలనాడు గోపాలరెడ్డిగారూ, సంజీవరెడ్డిగారూ ముఖ్యమంత్రి పదవికి పోటీపడ్డారే వాళ్ళకుగాని, రాష్ట్రానికిగాని హాని జరగలేదు సరికదా, ఉభయులూ తమతమ మార్గాలలో ఇంకా ఉన్నతి సాధించుకున్నారు. శ్రీ పి. సి సేఠీ, శ్రీమతి నందినీ సతపథీ, తదితరులూ తాము కుర్చీలలోనుండి బోర్లగిలబడి, మొత్తం పార్టీనే నీరసింపజేశారు అధిష్ఠానవర్గానికి కొత్త సమస్యలు తెచ్చిపెట్టారు. విశ్వామిత్ర సృష్టి ముఖ్యమంత్రులు అవఖ్యాతికి మినహా మరెందుకూ పనికిరారు. తమ రాష్ట్ర రాజధానులనుండి ఢిల్లీకి రోజుకి వదిసార్లు ప్రయాణాలు కడుతూ ఉంటారు. ఇలాంటి హాస్యాస్పద విధానాలకంటె నిజమైన ప్రజాస్వామిక పద్ధతుల్ని పునరుద్ధరించి, తమ నాయకుల్ని ఎన్నుకొనే స్వేచ్ఛ శాసన సభ్యులకు తిరిగి ఇచ్చివేస్తే సర్వత్రా పరిసితులు కొంతలో కొంత మెరుగుపడతాయి ఇంతకూ ప్రజలు ఎన్నుకొన్న ప్రజాప్రతినిధులు తాము కూడా తమ నాయకుడిని సేచ్ఛగా ఎన్నుకోవడం ఇకనైనా అలవాటు చేసుకోవాలి గదా? తద్వారా ఉత్తమోత్తముడు లభించకపోవచ్చును కాని, అంతకంటె మార్గాంతరం ఏముంది?

ఇండియాకు ఆర్థిక సహాయంపై పెక్కు ప్రతిపాదనల పరిశీలన

అమెరికాప్రభుత్వప్రతినిధి ప్రకటన:పి ఎల్-480 పథకం నిధులపై రాజీ చర్చలకు ప్రయత్నాలు

వాషింగ్టన్, జూలై 17 (ఎ పి)

అమెరికా అంతర్జాతీయాభివృద్ధి సంస్థ ఢిల్లీలో నిర్మించిన పెక్కు భవనాలను భారత ప్రభుత్వానికి స్వాధీన పరచాలని, అమెరికా రాయబారి కార్యాలయం భారతలో ఉన్న పి ఎల్-480 పథకం నిధులగురించి రాజీ సంప్రదింపుల కోసం ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీతో చర్చలు ప్రారంభించాలని ఢిల్లీలోని రాయబారి డేనియల్ మొయినిహాన్‌ను అమెరికా ప్రభుత్వం ఆదేశించినదని పి ఎల్-480 పథకం లాలూకు 84 కోట్ల డాలర్ల మొత్తం రూపాయిలలో ఉన్నది.

ఇక్కడ విదేశాంగశాఖ ప్రతినిధి నిన్న పైవిషయాలను వెల్లడిచేస్తూ, అమెరికా అంతర్జాతీయాభివృద్ధి సంస్థ నిర్మించిన భవనాల అవసరం తీరిపోయిన తర్వాత వాటిని భారత ప్రభుత్వానికి అప్పగించడానికి తుదుర్చునున్న ఒప్పందంక్రింద ఆ భవనాలను బదలి చేయబోతున్నట్టు చెప్పారు

అభివృద్ధి కార్యక్రమాలు సహాయం విషయాన్ని ప్రస్తావించి, భారత దేశంతో ఇకముందు సహకారం గురించి పెక్కు ప్రతిపాదనలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయని ఆ ప్రతినిధి చెప్పారు అయితే అమెరికా సహాయాన్ని కొనసాగించడానికి తుది నిర్ణయమేదీ గైకొనలేదని ఆయన పేర్కొన్నారు అమెరికా మంజూరు చేసిన వివరణం 870 లక్షల డాలర్లు. అయితే 1971 డిసెంబర్‌లో భారత - పాకిస్తాన్‌ల మధ్య సాయుధ సంఘర్షణ చెలరేగడంతో ఆ రుణాన్ని సైతం విడుదల చేయలేదు.

పి ఎల్-480 పథకం క్రింద అమెరికా సరఫరాచేసిన ఆహార ధాన్యాలకు భారతదేశం రూపాయిలలో చెల్లించవలసినమొత్తం 84 కోట్ల డాలర్లు. ఆ మొత్తానికి చెల్లించవలసిన వడ్డీతో కలసి పొమ్మను పూరిగా చెల్లించే నాటికి 200 కోట్ల డాలర్లకు పెగా ఉంటుంది. ఈ విషయంపై ఏ అంగీకారానికి వచ్చారో వివరాలను విదేశాంగశాఖ తెలియచేయలేదు కాని కొంత మొత్తాన్ని అమెరికా తన ఆధీనంలో ఉంచుకొని, మిగతా మొత్తాన్ని మాఫీ చేయబోతున్నట్టు తెలుసున్నది

ఇక మీదట రుణ రూపంలో అమెరికా నుండి ఆహార ధాన్యాలను సరఫరా చేసుకోబోమని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ రెండేళ్ళక్రితం అమెరికాకు తెలియచేశారు. పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్నం పూట ఉచిత భోజనం, గర్భిణీ స్త్రీలకు పోషకాహారం సరఫరా పథకాలు కొనసాగుతున్నాయి గత నెలలో ముగిసిన సంవత్సర కాలంలో 580 లక్షల డాలరు ఖర్చు చేశారు

అమెరికా అంతర్జాతీయాభివృద్ధి సంస్థ ఉద్యోగులు ప్రస్తుతం పన్నెండు మంది మాత్రమే భారతదేశంలో ఉన్నారు

యు. ఎన్. ఐ. సిబ్బంది సమ్మె విరమణ

తొలగించిన ఉద్యోగి పునర్నియామకం

న్యూఢిల్లి జూలై 17 (యు ఎన్ ఐ)

తొలగించిన ఉద్యోగి శ్రీ వి ఆర్ పి భాస్కర్‌ను తిరిగి నియమించి, శ్రీనగర్‌లోని కార్యాలయం అధికారిగా పంపడానికి యాజమాన్యం అంగీకరించిన ఫలితంగా యు. ఎన్. ఐ బొంబాయి, ఢిల్లీ కార్యాలయాల ఉద్యోగులు నేడు సమ్మె విరమించారు

తమిళనాడులో విద్యుచ్ఛక్తి కోత పూర్తిగా తొలగింపు

మద్రాసు జూలై 17 (యు ఎన్ ఐ)

విద్యుచ్ఛక్తి కోతను పూర్తిగా తొలగించాలని తమిళనాడు ప్రభుత్వం నిర్ణయించిందని అధికార ప్రతినిధి నేడు తెలిపారు

వారకం దాకుల వర్గీకరణ, గరిష్ఠ సరఫరా సమయాలలో వాడకంపై ప్రస్తుతం ఉన్న ఆంక్షలు మాత్రం కొనసాగుతాయి

ఆగస్టు మాసాంతంలో పరిసితిని పునఃపరిశీలించి అవసరమైతే తిరిగికోత విధించగలమని ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి తెలిపారు.

బుందేల్ ఖండ్‌లో శుద్ధాధవల్ల 8 మంది మృతి

భాందా, జూలై 17 (యు ఎన్ ఐ)

బుందేల్‌ఖండ్ జిల్లాలో ఎనిమిది ఆకలి బాధలు సంభవించినట్టు జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ దేవ్ ప్రతాప్‌సింగ్ నిన్న పత్రికాముఖంగా

1400 గ్రామాలలో తీవ్రమైన కాటక పరిస్థితులు ఏర్పడినవనీ, బారగడ్ సంతయతీ ప్రాంతంలో ఆరుగురు, బాబుడు, అమాసిఖలో ఒక్కొక్కరు శుద్ధాధవల్ల మరణించారని ఆయన పేర్కొన్నారు

స్థానికంగా సాంకేతిక పరిజ్ఞానం వృద్ధికై కేంద్ర మంత్రి సూచన

హైదరాబాద్, జూలై 17

ఇతర దేశాలలోని సాంకేతికపరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవడానికి ప్రయత్నించడం కంటే, మన దేశావసరాలకు అనుగుణమైన పరిజ్ఞానాన్ని స్థానికంగా రూపొందించుకోవడానికి ప్రయత్నించాలని పారిశ్రామిక శాస్త్రవృద్ధి విజ్ఞానిక, సాంకేతిక విషయాల మంత్రి శ్రీ సి సుబ్రహ్మణ్యం నేడు ఉద్ఘాటించారు

సమగ్ర సాంకేతిక పరిజ్ఞానం ఆవశ్యకతపై రెండవ జాతీయ సదస్సు ప్రారంభ సమావేశంలో మాట్లాడుతూ ఆయన పై విధముగా అన్నారు

వచ్చే ఐదు సంవత్సరాల కాలంలోనూ స్థానికంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని రూపొందించుకొనే కృషిపట్ల పాంతీయాభివృద్ధితో సహా అనేక రంగాలలో సత్ఫలితాలు లభించగలవని ఆయన అన్నారు

ఈసదస్సులో శ్రీలంక ప్రభుత్వ ప్రతినిధివర్గము పోర్ట్‌హార్కోర్ట్ పెట్రోలియం సంస్థ ప్రతినిధులూ, అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ పంచ కార్మిక సంస్థ ప్రతినిధులు కూడా పాల్గొంటున్నారు సమావేశాలు రెండురోజులపాటు జరుగుతాయి

స్థానికంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకొనే కృషిలో సమగ్ర సాంకేతిక విజ్ఞాన సంస్థ (అప్రోపియేట్ టెక్నాలజీ సెల్) ముఖ్యపాత్ర వహించాలని ఆయన కోరారు వివిధ పరిశ్రమలవారికి, పరిశోధనా కేంద్రాలకూ మధ్య ఈ సంస్థ వారధిగా పని చేయాలని ఆయన ఆకాంక్ష వ్యక్తపరిచారు

బియ్యం రవాణాను క్రమబద్ధంచేసే ఉత్తర్వు సక్రమమనిహైకోర్టుతీర్పు

హైదరాబాద్ జూలై 17 (పి టి ఐ)

రాష్ట్రంలోని మిగులు జిల్లాల నుండి కొరత జిల్లాలకు బియ్యం దిగుమతిని క్రమబద్ధంచేసూ 1972 ఏ ప్రిల్ 26వతేదీన రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వు సక్రమమయినదేనని ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి ఓబుల్ రెడ్డి నేడు తీర్పు ఇచ్చారు

ఈ ఉత్తర్వును అనుసరించి జిల్లా కలెక్టర్‌లు మిగులు జిల్లాలనుండి కొరత జిల్లాలకు బియ్యం దిగుమతి చేసుకొనవలసిన టోకు వ్యాపారులను నామినేట్ చేసారు

ఈ జిల్లాలోని 107మంది టోకు వ్యాపారులు ప్రభుత్వం జారీచేసిన ఈ ఉత్తరు 1967 సంవత రద్దు బియ్యం సేకరణ అమ్మకంపై పరిమితుల విధింపుతత్రుటి విరుద్ధమని పెట్టుకున్న రిట్ దరఖాస్తులపై న్యాయమూర్తి తీర్పు ఇచ్చారు

మిగులుజిల్లాలనుండి ధాన్యం కొనుగోలు చేసి కొరత జిల్లాలకు తిసుకొని రావడానికి లైసెన్సుగల టోకు వ్యాపారులు ఎవరయినా ప్రభుత్వంద్వారా నామినేట్ కావడానికి అడ్డులేనని కాటక పరిస్థితులవల్ల రాష్ట్రంలో ఏర్పడిన అసాధారణ పరిసితిని దృష్టిలోకి తిసుకొని ప్రభుత్వం ఈ ఉత్తర్వును చేయవలసివచ్చినదని జడ్జి పేర్కొన్నారు

సరుకులనుదాచి వ్యాపారులుకృత్రిమ కొరతలను సృష్టించడంవల్ల దైనందిన జీవితావసర వసువుల ధరలు విపరీతంగా పెరిగాయని పరిస్థితులు చేయిదాటిపోక ముందే ప్రభుత్వం ఆహార ధాన్యాలు ఇతర జీవితావసర వసువుల ధరలను నిర్ణయించి అన్ని తరగతుల ప్రజలకు అందుబాటులో ఉండేలా చేయాలని జడ్జి అభిప్రాయపడినారు

ప్రభుత్వ ఉత్తర్వువల్ల దరఖాస్తుదారుల పాథమిక హక్కులకు ఎట్టి భంగం కలుగలేదని న్యాయమూర్తి రిట్‌పిటిషన్లను కొట్టివేసారు

వాటర్‌గేట్ విచారణ

(1వ పేజీ తరువాయి)

కమిటీ విచారణలో సాక్ష్యంచెబుతూ అధ్యక్షుని చర్చలు టెలిఫోన్‌సంభాషణలుఅన్నీ టేపరికార్డు అయినవని చెప్పడించారు

మాటాడడం ఆరంభంకాగానే దానికదే రికార్డుచేసే రికార్డింగ్ యంత్రాలు, వైట్ హౌస్‌లో వీక్షణంలో నిక్సన్ ఎక్కడ ఉన్నదీతూపే లొకేటింగ్ యంత్రంవంటి జేమ్స్‌బాండ్ సరంజామా సాహాయ్యంచే అపూర్వమైన ఎంక్రానిక్ సాధనాలు వైట్ హౌస్‌లో గూఢంగా అమర్చబడిఉన్నవని ఆయన పేర్కొన్నారు.

1970 నుండి ఈ యంత్రాలు ఉన్నాయని సాక్షిచెప్పగా వాసవంగా రికార్డింగ్ 1971 ద్వితీయార్థంలో పారంభమైనట్టు వైట్‌హౌస్ ప్రత్యేకన్యాయవాది జాన్‌హార్ట్ సెనేట్ కమిటికి పంపిన లేఖలో పేర్కొన్నారు

ఈ సాక్షి అలెగ్జాండర్ బట్టర్‌ఫీల్డు, గత మే నెలవరకు వైట్‌హౌస్‌లో సహాయకుడుగా పనిచేశారు

ఆఫ్ఘనిస్తాన్‌లో తిరుగుబాటు

(1వ పేజీ తరువాయి)

కొసిగిన్ అప్పుడు అభివర్ణించారు

ఆఫ్ఘనిస్తాన్ ఉత్తర ప్రాంతం నుండి సహజవాయువు దిగుమతి చేసుకోవడానికి 1967మే నెలలో రష్యా ఒక ఒప్పందం కుదుర్చుకున్నది ఆ ఒప్పందం ప్రకారం 18సంవత్సరాలపాటు ఆ దిగుమతి సాగవలసి ఉన్నది దాని కోసం రష్యా పరిహద్దుల వరకు పైప్‌లైన్ నిర్మించారు

సర్దార్ దావూద్‌ఖాన్ నేడు తమ ప్రసంగంలో రాజు పేరును కూడా ఉదహరించలేదు

ఆయన కేవలం "అఫ్ఘనిస్తాన్ చిరకాలం వర్ధిల్లాలి: "అఫ్ఘన్ రిపబ్లిక్ వర్ధిల్లాలి" అని మాత్రమే అన్నారు గతంలో అయితే, అధికార పకటనలన్నీ "రాజు చిరకాలం వర్ధిల్లుగాక" అనే నినాదంతో ముగిసేవి.

తీవ్ర పరిస్థితి

గత మూడుసంవత్సరాలుగా అనావృష్టి పరిస్థితి ఏర్పడినందువల్ల ఆఫ్ఘనిస్తాన్ తీవ్ర సంక్షుభిత స్థితిలో చిక్కుకొన్నది. ఎక్కడ చూసినా కరువుకాటకాలతో దేశం అల్లాడిపోయింది చెప్పలేనన్ని ఆకలిదాహాలు సంభవించాయి

"దౌత్య మార్గాలద్వారా వ్యక్తి, గత సంబంధాలద్వారా, అంతర్జాతీయ సహకార మార్గాలద్వారా మీ తదితరాన్నిటితోటి సంబంధాలను మరింత పటుతరం చేసుకుంటా'మని సర్దార్ దావూద్‌ఖాన్ ప్రకటించారు

సమాజ వాయువు మినహా మరే సహజ సంపదనూ ఆఫ్ఘనిస్తాన్ వినియోగంలోకి తెచ్చుకోలేదు. పర్వత ప్రాంతమైన ఆ దేశంలో ఇనువరాయి అపారంగా లభిస్తుంది బంగారం, వెండి, ఆస్బెస్టాస్, క్రోమ్, రాగి ఖనిజాలుకూడా ఉన్నాయి

ఆఆఫ్ఘనిస్తాన్ పారిశ్రామికాభివృద్ధికి రష్యా బ్రిటన్, జర్మనీ, జైపాలు తోడ్పడ్డాయి. ప్రతిని వినియోగంలోకి తెచ్చే పరిశ్రమలు, వాటిలో విడిభాగాల ప్యాక్టరీలు ప్రతి గింజల మూలెపిండి జనుపనార మిల్లులు మొదలైన వాటిని నిర్మించారు.

ఆఫ్ఘనిస్తాన్ నుండి పరుకు దిగుమతి చేసుకొనే దేశాలలో రష్యా, అమెరికా, బ్రిటన్, ఇండియా పాకిస్తాన్ పశ్చిమ జర్మనీ, జెకోస్లావేకియాలు ఉన్నాయి.

మధ్య ఆసియాలో కీలకస్థానంలో ఉన్న ఆఫ్ఘనిస్తాన్‌కు పాకిస్తాన్, రష్యా, చైనా ఇరాన్‌లతో సరిహద్దు ఉన్నది 6 లక్షల 40 వేల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంకల ఆఫ్ఘనిస్తాన్ జనాభా 186 లక్షలు వారిలో 25 లక్షల వరకూ సంచార జాతులవారి ఉన్నారు

ఆఫ్ఘనిస్తాన్ సైన్యం 75 వేలనుండి 85 వేలవరకూ ఉన్నది ఆ సైన్యానికి వచ్చిన అయుధాలన్నిటినీ రష్యాయే సరఫరా చేసింది టి-54 ట్యాంకులు, యూమిపె నుండి లభ్యాన్నీ కేడింబే క్షిపణులు కూడా ఆఫ్ఘనిస్తాన్‌కు ఉన్నాయి

మాస్కో సమకూర్చిన అయుధసంపత్తితో కూడిన ఆఫ్ఘన్ వైమానికదళంలో 8 వేల మంది సిబ్బంది ఉన్నారు మొత్తం 250 విమానాలు ఉన్నాయి

పోలీస్ బలం సుమారు 21 వేలు ఉంటుంది

రష్యా సంధరాదేసిన యుద్ధ విమానాల ఆచ్ఛాదనలో ట్యాంకుల బలంతో సర్దార్ దావూద్‌ఖాన్ పాలనాధికారాలు స్వీకరించగలిగినట్టు విశ్వసనీయవర్గాలద్వారా తెలిసిందని లండన్ నుండి ఎ పి విలేకరి వ్రాస్తున్నారు

తిరుగుబాటు సమయంలో కాల్పుల ధ్వని బాంబులు పేలిన ధ్వని వినిపించినట్టు దౌత్యవర్గాలద్వారా తెలిసింది

దావూద్ ప్రధానిగా ఉన్నప్పుడు అంటే 1955 లో పాకిస్తాన్‌తో ఆఫ్ఘనిస్తాన్‌కు విభేదము తీవ్రమయింది తరువాత పకునిస్తాన్ సమస్యపై ఆఫ్ఘన్ పక్షం పాక్ రాయబార కార్యాలయంపై దాడిచేసి పాక్ పతాకాన్ని దించివేసారు

పకునిస్తాన్‌కు పూర్తి మద్దతు నిస్తామని దావూద్ వాదించారు

విశ్వవిద్యాలయాల్లో అవినీతి నిర్మూలనకై నిరసన ప్రదర్శనలు

విద్యార్థిపరిషత్ కార్యక్రమం

రాజకోట జూలై 17 (పి టి ఐ)

దేశసామాజిక జీవనంలో యువజనుల పాత్రను గురించి విద్యార్థులకు తెలియజెప్పే నిమిత్తం అఖిలభారతీయ విద్యార్థి పరిషత్ జూలై ఆగస్టు నెలలో దేశవ్యాప్తంగా ఊరేగింపులు ప్రదర్శనలు జరుపుతుంది

"యూనివర్సిటీలలో అవినీతిపట్ల,యూనివర్సిటీలలో ప్రభుత్వజోక్యంపట్ల నిరసనగా" సెప్టెంబర్ 1 నుండి 15 వరకు విద్యార్థి పరిషత్ ఊరేగింపులు ప్రదర్శనలు నిర్వహించడమేకాక, అవసరమైతే ఘెరావ్‌లు కూడా జరుపుతుంది

పరిషత్ ప్రధానకార్యదర్శి శ్రీ రాజకుమార్ ఈ విషయాలు వెల్లడించారు.

'సమస్య పరిష్కారంలో తొందరపాటు తగదు'

కేంద్ర నాయకత్వానికి మాజీ మంత్రి చల్లాసుబ్బారాయుడు విజ్ఞప్తి

కర్నూలు, జూలై 17 (పి టి ఐ)

ఏదైనా అతుకుల కొంత రాజీ పరిష్కారాన్ని తొందరపడి రూపొందించి ఆంధ్ర-తెలంగాణా ప్రజలపై రుద్దితే ప్రజలు సమ్మతించరనీ, ఇలాచేసే చిరకు రాష్ట్రవిభజన తప్పదని మాజీ మంత్రి శ్రీ చల్లా సుబ్బారాయుడు అన్నారు

ఇప్పుడు కాకపోయినా, ఏ నాటికయినా రాష్ట్ర విభజన తప్పదని తాను భావిస్తున్నానని ఆయన ఇక్కడ పత్రికా విలేకరులతో నిన్న అన్నారు

రేపటరకు సమైక్యతకు తెలంగాణాలో అన్నివర్గాల వారు ఒప్పుకోరనీ, ఆంధ్ర ప్రాంత వారు సైతం సమైక్య రాష్ట్రంలో తమ ప్రయోజనాలకు రక్షణ ఉండదని భావిస్తున్నారు

టూస్-స్కరణలను ఎవరు వ్యతిరేకించరు కాని రాష్ట్ర పూగరిష్ఠ పరిమితి చట్టం అయారు చేయడంలో తొందర పడ్డారని, ఇష్టం వచ్చినట్టుగా వర్గీకరణ చేసారనీ నేల తీరు, ఉత్పత్తి ఆదాయం అంతవ ఇవన్నిటి ఆధారంపై భూముల వర్గీకరణ జరగాలనీ ఆయన అన్నారు

ధాన్యం దుకాణాల ఘెరావ్ ఉద్యమం

బెంగుళూరు, జూలై 17 (యు. ఎన్. ఐ)

గత నెల 30వ తేదీన జరిగిన "బెంగుళూరు బంద్" ఉద్యమ నిర్వాహకుల సమన్వయ సంఘం ఈ నెల 21వ తేదీన ఆహ

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

విద్యాశాఖ

గవర్నమెంట్ కాలేజి అఫ్ ఎడ్యుకేషన్, మాసాబ్ ట్యాంక్, హైదరాబాదు-500028

1973-74 సంవత్సరానికి సీనియర్ హిందీ పండిట్ల ట్రైనింగ్ కోర్సులో అడ్మిషన్‌కై ప్రకటన

(కొత్తవారికి మరియు సర్వీసులోనున్న టీచర్లకు)

1973-74 అకడమిక్ సంవత్సరానికి గవర్నమెంట్ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ హైదరాబాదులో సీనియర్ హిందీ పండిట్ ట్రైనింగ్ కోర్సులో (కొత్తవారు మరియు సర్వీసులోనున్న టీచర్లు) అడ్మిషన్‌కై నిర్ణీత నమూనాలో దరఖాస్తులు కోరబడుతున్నవి

సీనియర్ హిందీ పండిట్ ట్రైనింగ్ కోర్సులో అడ్మిషన్ తీసుకోవాలనుకొనే అభ్యర్థులు హిందీలో ఓరియంటల్ టైటిల్ (ఉస్మానియా యూనివర్సిటీ విద్వాన్ ఎత్ హిందీతోసహా) గాని లేదా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వముచే గాని లేదా దెరక్టరుచే గాని వి ఏ డి గ్రీ పరీక్ష-పార్ట్ II అప్లయిడ్ దిగువ హిందీలో ఉత్తీర్ణతతో సమానమైనదిగా పరిగణింపబడిన ఇతర యూనివర్సిటీలచే నిర్వహింపబడిన హిందీ పరీక్షలో ఉత్తీర్ణత కొంబాయి హిందీ విద్యాపీఠ్ కొంబాయి వారి సాహిత్య సుధాకర్‌ను కల్గివున్న వారు పైపరీక్షను 31-12-1969కు ముందుగా ఉత్తీర్ణులై వుండవలెను

పై యోగ్యతలు కల్గివున్నవారు మరియు సెకండరీ గ్రేడ్ ట్రైనింగ్ లేదా సీనియర్ బేసిక్ ట్రైనింగ్ ఉత్తీర్ణులైన వారు ఈ కోర్సుకు దరఖాస్తు చేయుటకు అవకాశము

కొత్తగా దరఖాస్తు చేసే వారు ప్రాస్పెక్టస్‌తోపాటు దరఖాస్తు ఫారాలను ప్రిన్సిపాల్, గవర్నమెంట్ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ మసాబ్‌ట్యాంక్, హైదరాబాదు-500028 వారినుండి రు 1/- (ఒక రూపాయి మాత్రమే స్వయంగా గాని లేదా ఎం ఓ. ద్వారా గాని చెల్లించి 9"×4" స్వంత చిరునామాగల స్టాంపులుంచిన కవరును పంపగలరు

ప్రభుత్వ, స్థానిక సంస్థలు మరియు గుర్తింపబడిన నాన్-గవర్నమెంట్ విద్యా సంస్థలలో సర్వీసులో పనిచేస్తున్న టీచర్లు ఈ కోర్సులో అడ్మిషన్‌కై దరఖాస్తుచేయుటకు అర్హులు

సర్వీసులోనున్న టీచర్లు తమ దరఖాస్తు ఫారాలను దిగువ జత చేయబడిన నమూనాలో సరియైన మార్గంలో అందచేయాలి ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలలో పనిచేసే టీచర్లు తమ దరఖాస్తులను సంబంధించిన జిల్లా విద్యా అధికారి ద్వారాను మరియు స్థానిక సంస్థల పాఠశాలలో పనిచేసే టీచరు తమకు సంబంధించిన జిల్లా పరిషత్‌లు లేదా పంచాయతీ సమితుల ద్వారా అందచేయాలి సరాసరి పంపివేసిన దరఖాస్తులు పరిశీలింపబడవు, కొత్తగా దరఖాస్తు చేసేవారు దిగువ సంతకం చేసిన వారికి సరాసరి పంపుకొనవచ్చును

సీనియర్ హిందీ పండిట్ల ట్రైనింగ్ కోర్సులో అడ్మిషన్ తీసుకోవాలనుకొనే అభ్యర్థులు (కొత్తవారు మరియు సర్వీసులో నున్న ఉపాధ్యాయులు రు 8/- (రూపాయలు మూడు మాత్రమే ఇచ్చు రిజిస్ట్రేషన్ ఫీజు చలానాగా సెట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాదు ఏ బ్రాంచిలోనైనా గాని లేదా ప్రభుత్వ ట్రెజరీలో గాని దిగువ హెడ్ ఆఫ్ ఎకౌంటుకు చెల్లించవలెను

"XXII ఎడ్యుకేషన్- ఎ. యూనివర్సిటీ, రిజిస్ట్రేషన్ ఫీ ఫర్ సీనియర్ హిందీ పండిట్స్ ట్రైనింగ్ కోర్సు 1973-74 గవర్నమెంట్ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్, హైదరాబాదు"

దరఖాస్తు ఫారాలను సక్రమంగా పూరించేసి చలాను మరియు దిగువ పర్టిఫికేట్ల ట్రూకాపీలతో పాటుగా ప్రిన్సిపాల్, గవర్నమెంట్ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్, మాసాబ్ ట్యాంక్, హైదరాబాదు-500028 వారికి 25-7-1973వ తేదీలోగా అందచేయాలి నేరవలసిన తేదీకి తదుపరి వచ్చిన దరఖాస్తులు మరియు పేర్కొన్నట్టి సర్టిఫికేట్లు లేనట్టివి, మరియు చలాను లేనివి నిరాకరింపబడును.

1 డిగ్రీ సర్టిఫికేట్ (ట్రూకాపీ)
2 మార్కుల మెమొరాండం (డిగ్రీ ట్రూకాపీ)
3 హెడ్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్‌చే ఇవ్వబడిన ఒరిజినల్ కాంటక్టు సర్టిఫికేట్
4. పుట్టిన తేదీకి నిదర్శనంగా హెడ్.ఎస్.సి, ఎస్ ఎస్ సి లేదా సమానమైనట్టి దాని ట్రూకాపీ

అడ్మిషన్ తీసుకోవాలనుకొనే అభ్యర్థులు అడ్మిషన్ తేదీకాటి నిబంధనల ప్రకారం అడ్మిషన్ జరుగుతుందని గమనింప ప్రార్థన.

ఎన్నిక జాబితా కాలేజి నోటీసు బోర్డులో ప్రకటింపబడును తమ ఎన్నికను తెలుసుకొనాలనుకొనే అభ్యర్థులు తమ దరఖాస్తుల వెంట సక్రమంగా స్టాంపులుంచిన స్వంత చిరునామా కల్గిన (9"×4") కవరును పంప పొందవల్సును

సర్వీసులోనున్న ఉపాధ్యాయులకు నమూనా దరఖాస్తు ఫారం

1. అభ్యర్థి పేరు పెద్ద అక్షరాలలో (డిగ్రీ సర్టిఫికేట్ ప్రకారం)
2 తండ్రి పేరు
3. (ఎ) పుట్టిన తేదీ (హెడ్ ఎస్ సి సర్టిఫికేట్ లేదా దాని సమానమైనది)
(బి) పుట్టిన ప్రదేశము, తాలూకా, జిల్లా
4 (ఎ) పనిచేసే పాఠశాల పేరు
(బి) డ్యూటీగల ప్రదేశము
(సి) హోదా
(డి) పూర్తి పోస్టలు చిరునామా
5. పొందిన డిగ్రీలు (పుట్టగా వివరాలు తెలియజేయాలి)

డిగ్రీ	యూనివర్సిటీ	ఉత్తీర్ణత సంవత్సరము	డిగ్రీలో పొందిన మార్కుల వివరము

6 అప్లయిడ్ సబ్జక్టులు (ఒక దానిని కొట్టివేయండి) 1 బేసిక్ ఎడ్యుకేషన్ 2 ఎడ్యుకేషనల్ పోవేయాలజీ

7 అభ్యర్థి సెకండరీ గ్రేడ్ లేదా సమానమైన శిక్షణాయోగ్యతలను కల్గివున్నారా?
8 సర్వీసు పద్ధతి (ప్రభుత్వ/జిల్లా పరిషత్/పంచాయతీ సమితి/గుర్తింపబడిన ప్రయివేటు యాజమాన్యం)
9 జీతం గ్రేడ్ మరియు ఉద్యోగంతో మొదటి సారిగా నియమింపబడిన తేదీ
10. (ఎ) జీతపు గ్రేడులో రు 130-240/- రుల గ్రేడుకు ఎంట్రీ తేదీ.
(బి) ఈ గ్రేడులో ఎంట్రీ సమయంలో రు 130-240/-ల గ్రేడులకు సమానమైన గ్రేడుకు సమానమైనట్టి ప్రీ-రివైజ్డ్ జీతపు స్కేలు ఏమయితే వున్నదో ఎంట్రీ తేదీలు
11. ఉద్యోగం పేరు, గ్రేడు మరియు జీతంతో ప్రస్తుత గ్రేడులో ఎంట్రీ తేదీ
12 ఉద్యోగం, గ్రేడ్ మరియు జీతంతో పూర్వపు గ్రేడులో (ఎంట్రీ) తేదీ (ప్రస్తుత గ్రేడుకు తదుపరి గ్రేడు) (పై తెల్పిన గ్రేడులో ఎలాంటి అభ్యంతరాలు లేదా రిమార్కులు ఉన్నచో స్పష్టంగా సూచించాలి)
13 కమ్యూనికేషన్‌లు పంపవలసినట్టి చిరునామా
14 మార్కులా? - అయినచో 'అవును' అని పేర్కొనాలి మార్కు డామిసైల్ సర్టిఫికేట్‌ను జతపర్చాలి

నేను ఈ కాలేజీ రెగ్యులేషన్లు మరియు అర్హతలకు బద్ధుడను. పై తెల్పిన వివరములన్నియూ నిజమైనవి.

తేది

అభ్యర్థి సంతకం

హెడ్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్ సంతకం స్టాంపు మరియు తేదీతో

కొంటరు సంతకం
డిస్ట్రిక్టు ఎడ్యుకేషనల్ ఆఫీసరు/
డిప్యూటీ సెక్రటరీ, జిల్లా పరిషత్/
పంచాయతీసమితి బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసరు
స్టాంపు, తేదీ

(జి. మనోహరరావు)
ప్రిన్సిపాల్
గవర్నమెంట్ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్
హైదరాబాదు-500028

నియంతృత్వాన్ని నెలకొల్పేయత్నాల ప్రతిఘటనకై జనసంఘం విజ్ఞప్తి

న్యూఢిల్లీ జూలై 17 (యు ఎన్ ఐ)

దేశంలో పరిస్థితిని పరిరక్షించుకోవాలని నియంతృత్వాన్ని నెలకొల్పడానికి గాను కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అన్ని ప్రయత్నాలను వివరం చేయాలని జనసంఘం పత్రికా సభ నేడు దేశాభిమానులందరికి విజ్ఞప్తి చేసింది

ఇదమిత్థమైన కొన్ని సమస్యల విషయంలో ప్రతిపక్షాలన్నీ సంఘటితం కావాలని రాజకీయ తీర్మానంలో సూచించారు ఎన్నికలను నిష్పాక్షికంగా నిర్వహించడం అధికార యంత్రాంగం దుర్వినియోగం ప్రభుత్వ ఆధిపత్యం నుండి ఆలిండియా రేడియోను, ఇతర ప్రచార సాధనాలను తప్పించడంవంటి సమస్యల విషయంలో ప్రతిపక్షాలు సంఘటితం కావచ్చునని తీర్మానంలో సూచించారు

న్యాయస్థానాల స్వేచ్ఛ స్వాతంత్ర్యాలను కాపాడాలని, పౌర స్వాతంత్ర్యమూ పాత్రమిక హక్కులను హరించజేయడానికి ప్రభుత్వంచేస్తున్న ప్రయత్నాలను ప్రతిఘటించాలని జనసంఘం కోరింది మన్లిస్ ప్రతతత్వం తిరిగి తలెత్తుతున్నదనీ, దీనిని కూడా ప్రతిఘటించాలని జనసంఘం భావించింది

ఈ లక్ష్యాలను సాధించడానికిగాను వివిధవర్గాలవారు కలసి అవసరమైతే జాతీయ ఉద్యమాన కార్యక్రమాన్ని చేపట్టాలని కూడా పార్టీ భావించింది

భారత ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడానికిగాను జనసంఘం కాలాన్నీ మరింత తీవ్రంగా కృషిచేసాయి 1969లో కాంగ్రెస్ విచ్ఛిత్తి సిద్ధాంతాల పేరిట జరిగిందనీ కాని ఈనాడు కాంగ్రెస్‌పార్టీలో సిగ్గులేని విధంగా అధికారం కోసం కుమ్ములాడుకొంటున్నారు పదవీత్యాగ తీర్పుకోవడం కోసంరాజ్యాంగాన్ని అటవసువుగా ఉపయోగించుకుంటూ గవర్నర్ పదవిని దుర్వినియోగం చేసూ, శాసన సభ్యులను వలలో వేసుకోవడానికి డబ్బాన్ని వీధి పాయంగా ఖర్చుచేస్తున్నారని జనసంఘం ఆరోపించింది దేశంలో ఈనాడు ఏర్పడిన ఆర్థిక సంక్షోభాన్ని పరిష్కరించడంలో వివరం కావడమే గాక, పజలకు రాజకీయ సుస్థిరతను కల్పించడంలోకూడా కాంగ్రెస్ విఫలమైందని విమర్శించారు

ఉత్తర ప్రదేశ్‌లో సాయుధ పోలీసులు తిరుగుబాటును ప్రస్తావించి శాంతి భద్రతలను నిర్వహించడమనే ప్రాథమిక కర్తవ్యంలోకూడా ప్రభుత్వ అశక్తత వ్యక్తమైందన్నారు పార్టీలో నెరాశ్యం ప్రబలి నందువల్లనే, ప్రధాని అంతరంగికుడినని చెప్పుకుంటున్న ఒక నాయకుడు పరిమిత నియంతృత్వ పతిపాదన చేస్తూఉన్నాడని తీర్మానంలో పేర్కొన్నారు కాంగ్రెస్‌లో బాధ్యుడైన ఏ నాయకుడుకూడా ఈ ప్రతిపాదనను ప్రతిఘటించలేదు అందువల్ల మొత్తం కాంగ్రెసుపార్టీ కంగారుపడుతున్నట్లు అనుమానించవలసివస్తున్నదనీ ఎక్కువకాలం అధికారంలో ఉండలేమనే భయంకూడా కాంగ్రెసును పీడిస్తున్నదనీ తీర్మానంలో పేర్కొన్నారు

ప్రభుత్వం తాను అనుసరించే విధానానికి కట్టుబడివుండే వ్యాయయం తాంగాన్ని నిర్మించుకొనే ప్రయత్నాలను కొనసాగిస్తున్నదనికూడా జనసంఘం విమర్శించింది న్యాయమూర్తులు ప్రభుత్వంతో సహకరించాలనే సిద్ధాంతంపై న్యాయమూర్తులనియామకం జరుగుతున్నదని పేర్కొన్నది

వివిధ రాష్ట్రాలలో రాజకీయ పరిణామాలను సమీక్షించి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ నిర్మించుకొన్న "రాజకీయ సామ్రాజ్యం"పేకముక్కలమేడవలె కూలిపోతున్నదని జనసంఘం అభిప్రాయపడినది

ఎక్కువ న్యూస్‌ప్రింట్ కోసం కెనడాతో భారత ప్రతినిధివర్గం చర్చలు

మాంట్రియల్, జూలై 17 (పి ఐ)

భారత దేశానికి ఇతోధికంగా న్యూస్ ప్రింట్ సరఫరా కోసం భారత దేశంలోని ప్రధాన పత్రికాసంస్థల ప్రతినిధులు కెనడా న్యూస్ ప్రింట్ ఉత్పత్తి దారులతోను ప్రభుత్వ అధికారులతోను ఐదు రోజుల చర్చలను నిన్న ఇక్కడ ప్రారంభించారు

భారత దేశంలో పేలిరకం న్యూస్ ప్రింట్‌కు తీవ్రకొరత ఏర్పడినందుకుకెనడా నుండి ఎక్కువగా దిగుమతి చేసుకోవడానికి యత్నిస్తున్నామని "హిందూ" పత్రికవారిని గ్లన్ విలేకరి శ్రీ ఈశ్వర్ సాగర్ చెప్పారు న్యూస్ ప్రింట్ కొరతవల్ల భారత దేశంలో అన్ని పత్రికలు పేజీల సంఖ్యను తగ్గించుకోవలసివచ్చిందని అందువల్ల అడ్వర్టైజ్‌మెంట్ల ద్వారా ఆదాయం తగ్గిపోతుందని ఆయన చెప్పారు కొరతపరిస్థితి మెరుగుపడకుంటే సంవత్సరాంతంలోగా కొన్ని పత్రికలు మూతపడవలసివస్తుందని కూడా ఆయన అన్నారు

ఇండియన్ ఈస్టర్న్ న్యూస్ పేపర్ సొసైటి అధ్యక్షుడు, ఢిల్లీనుండి వెలువడే "డెయిలీ, పత్రిక" మేనేజర్ అయిన శ్రీ కె నరేంద్ర నాయకత్వాన భారత పతినిధివర్గం అధికారం రాత్రి ఇక్కడకు చేరుకున్నది

భారత పతినిధులు ఇక్కడ న్యూస్ ప్రింట్ ఉత్పత్తిదారులతో చర్చలు జరిపిన మీదట కెనడా ప్రభుత్వ అధికారులను కలుసుకోవడానికి రేపు రాజధాని నగరం అటావా వెడతారు. ఆ తర్వాత టొరెంటో, వాంకువార్ నగరాలకు వెళ్ళి న్యూస్‌ప్రింట్ ఉత్పత్తిదారతో చర్చలుసాగిస్తారు ప్రపంచ మంతటా న్యూస్‌ప్రింట్ అవసరాలు పెరుగుదలవల్ల, భారత దేశం మామూలుగా దిగుమతి చేసుకునే సరుకు తగ్గినందున కొరత ఏర్పడింది ఈ సంవత్సరం రెండులక్షల టన్నుల న్యూస్ ప్రింట్ దిగుమతి చేసుకోవాలని సంకల్పించగా, ఇంతవరకు లక్షన్నర టన్నుల దిగుమతికి మాత్రమే కంట్రాక్టులు కుదిరినట్టు తెలుస్తున్నారు

లఢక్‌లోని సాసర్ కాంగ్రీ శిఖరం భారత- టిబెట్ బృందం ఆరోహణ

న్యూఢిల్లి, జూలై 17 (యు ఎన్ ఐ.)

ఆరోహణకు అసాధ్యమైనదిగా భావించుతూ ఉన్నట్టి సాసర్‌కాంగ్రి శిఖరాగ్రాన్ని 35మంది పర్వతారోహకులు భారత-టిబెట్ సరిహద్దు పోలీస్ బృందం నేడు అధిరోహించినట్టు ఈ శిఖరం సముద్రమట్టానికి 25170 అడుగుల ఎతుగా ఉన్నది.

సాసర్‌కాంగ్రి అనగా పసుపుపచ్చని పర్వతమని అర్థం. ఇది లడక్‌లోని తూర్పు కరాకోరమ్ పర్వత శ్రేణులో ఉన్నది 35కిలోమీటర్ల పొడవుకల ఉత్తర కుఖ్యాకాంతాంగ్ హిమసానువు మీదుగా ఈ నెల 7వ తేదీన వీరు ఈ శిఖరాన్ని అధిరోహించారు

అసంఖ్యాకంగా హిమసానువులుండటంవల్ల, శిఖరాన్ని అధిరోహించడానికి అనువైన పాయింట్లు లేకపోవడంవల్ల దీనిని ఎక్కడం చాలా కష్టమైనదని ఈ బృందం భావించింది లెఫ్టినెంట్ కమాండర్ జోగిందర్ సింగ్ పత్రికా విలేకరులకు తెలిపారు

భారత పజాస్వామ్యాన్ని పరిరక్షించడానికిగాను జనసంఘం కాలాన్నీ మరింత తీవ్రంగా కృషిచేసాయి 1969లో కాంగ్రెస్ విచ్ఛిత్తి సిద్ధాంతాల పేరిట జరిగిందనీ కాని ఈనాడు కాంగ్రెస్‌పార్టీలో సిగ్గులేని విధంగా అధికారం కోసం కుమ్ములాడుకొంటున్నారు పదవీత్యాగ తీర్పుకోవడం కోసంరాజ్యాంగాన్ని అటవసువుగా ఉపయోగించుకుంటూ గవర్నర్ పదవిని దుర్వినియోగం చేసూ, శాసన సభ్యులను వలలో వేసుకోవడానికి డబ్బాన్ని వీధి పాయంగా ఖర్చుచేస్తున్నారని జనసంఘం ఆరోపించింది దేశంలో ఈనాడు ఏర్పడిన ఆర్థిక సంక్షోభాన్ని పరిష్కరించడంలో వివరం కావడమే గాక, పజలకు రాజకీయ సుస్థిరతను కల్పించడంలోకూడా కాంగ్రెస్ విఫలమైందని విమర్శించారు

నగరంలోసాయంకాలపు బి.యెడ్ కళాశాల

గవర్నర్ నలహాదారు హామీ

హైదరాబాద్, జూలై 17 (యు ఎన్ ఐ)

సాయంకాలపు బి యెడ్ కాలేజినిఏర్పాటు చేసామని ఉస్మానియా పట్టభద్ర ఉపాధ్యాయుల ఫోరమ్ ప్రతినిధి వర్గానికి గవర్నర్ సలహాదారు హెచ్ సి సరీన్ బాగ్నాన్ చెప్పారని తెలుసున్నది

ఈ ఫోరమ్ పధాన కార్యదర్శి ఎం. బాబురావు ఒక పత్రికా ప్రకటనలో విద్యాశాఖ కార్యదర్శితో సంప్రతించి వర్తమాన విద్యా సంవత్సరంలోనే ఈ కళాశాలను ఏర్పాటు చేసామని సరీన్ హామీ ఇచ్చినట్టు తెలిపారు

పట్టభద్రులైన ఉపాధ్యాయులు దాదాపు వేయి నుండి వివిధ ఎయిడెడ్ ప్రయివేటు, ప్రభుత్వ పాఠశాలలో పని చేస్తున్నారని వీరిలో అధిక భాగం సెకండ్ మీథమెటిక్స్ ఉపాధ్యాయులని వారికి శిక్షణ అవసరమని ఈ ఫోరమ్ గవర్నర్ సలహాదారుకు తెలియచేసినది

నయాపూల్ వద్ద రోడ్డు ప్రమాదంలో వ్యాపారస్థుని మృతి

హైదరాబాద్ జూలై 17 (యు ఎన్.ఐ)

నయాపూల్‌వద్ద నేటి మధ్యాహ్నం జిలాను వెళ్ళే రోడ్ టాన్స్‌పోర్టు బస్ క్రింద పడి వచ్చిన గాయాలు అలిబిన్ హసన్ అనే వ్యాపారసుడు పడి మరణించాడు.

32 సంవత్సరాల వయస్కుడు అలిబిన్ హసన్ యాఖుత్‌పూర్‌నివాసి, అతను మరో ముగ్గురు మిత్రులతో సెకిల్స్‌పై వెళుతుండగా ఒక రిక్షాను దాటిపోవు యత్నంలో బ్యాలెన్స్ తప్పి పడిపోయాడు వెనుకనుండి వస్తున్న ఆర్ టి సి బస్సు అయన మీదుగా వెళ్ళి నలిగి పోయాడు ఉస్మానియా ఆస్పత్రికి తీసుకొని వెళ్ళి చెర్చిన కొద్దిసేపటిలోనే మరణించాడు పోలీసులు ఈ కేసు దర్యాప్తు చేస్తున్నారు

వరంగల్ జిల్లాలో పైర్లు కోలుకొంటున్నట్టు కలెక్టర్ ప్రకటన

(ఆంధ్రభూమి విలేకరి)

వరంగల్, జూలై 17

వరంగల్ జిల్లాలోని అన్ని ప్రాంతాలలోనూ ఖరీఫ్‌పంటలు వేసినట్టు జిల్లాకలెక్టర్ శ్రీ కె మాధవరావు నేడిక్కడ పత్రికా విలేకరులు గోష్ఠిలో చెప్పారు

కొద్ది రోజులక్రితం వర్షాలులేక ఎండిపోయేదశకు వచ్చిన పంటమొక్కలు ఇటీవలి వానలవల్ల మళ్ళీ చిగురిస్తున్నాయని అయన చెప్పారు కొరతపరిస్థితి మెరుగుపడకుంటే సంవత్సరాంతంలోగా కొన్ని పత్రికలు మూతపడవలసివస్తుందని కూడా ఆయన అన్నారు

ఇండియన్ ఈస్టర్న్ న్యూస్ పేపర్ సొసైటి అధ్యక్షుడు, ఢిల్లీనుండి వెలువడే "డెయిలీ, పత్రిక" మేనేజర్ అయిన శ్రీ కె నరేంద్ర నాయకత్వాన భారత పతినిధివర్గం అధికారం రాత్రి ఇక్కడకు చేరుకున్నది

భారత పతినిధులు ఇక్కడ న్యూస్ ప్రింట్ ఉత్పత్తిదారులతో చర్చలు జరిపిన మీదట కెనడా ప్రభుత్వ అధికారులను కలుసుకోవడానికి రేపు రాజధాని నగరం అటావా వెడతారు. ఆ తర్వాత టొరెంటో, వాంకువార్ నగరాలకు వెళ్ళి న్యూస్‌ప్రింట్ ఉత్పత్తిదారతో చర్చలుసాగిస్తారు ప్రపంచ మంతటా న్యూస్‌ప్రింట్ అవసరాలు పెరుగుదలవల్ల, భారత దేశం మామూలుగా దిగుమతి చేసుకునే సరుకు తగ్గినందున కొరత ఏర్పడింది ఈ సంవత్సరం రెండులక్షల టన్నుల న్యూస్ ప్రింట్ దిగుమతి చేసుకోవాలని సంకల్పించగా, ఇంతవరకు లక్షన్నర టన్నుల దిగుమతికి మాత్రమే కంట్రాక్టులు కుదిరినట్టు తెలుస్తున్నారు

చేవెళ్ల పరిషత్ హైస్కూల్ విద్యార్థి సంఘం

చేవెళ్ల జూలై 17

చేవెళ్లలోని జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థి సంఘం ఎన్నికలు ఇటీవల ప్రధానోపాధ్యాయుడు శ్రీ జి వి రామారావు పర్యవేక్షణలో ఈ క్రింది కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు

విఠల్‌రెడ్డి (అధ్యక్షుడు) మహమ్మద్ సత్తార్ (కార్యదర్శి) ఎన్ భూపాల్‌రెడ్డి (ఆటల కార్యదర్శి) కె బుచ్చిరెడ్డి (సాంస్కృతిక కార్యదర్శి) జి వీరారెడ్డి (గ్రంథాలయ కార్యదర్శి) కె ఇష్టారెడ్డి షేక్ ఇమామ్ (విజ్ఞాన శాస్త్ర దృశ్య శ్రవణ విషయంలోని కార్యదర్శి) (ఆరోగ్య శాఖ కార్యదర్శి) డి శ్రీధర్ (మీడియా విద్యార్థి సంఘంకార్యదర్శి) శ్రీ జాన్ వెస్లీ శ్రీ వి సంగప్ప ఎన్నికలను నిర్వహించారు.

జీప్ లోయలో పడి ఒకరి మృతి: 15మందికి గాయాలు

కొడైకానాల్, జూలై 17 (యు ఎన్.ఐ)

పెళ్ళి బృందం పయనిస్తున్న జీపొకటి మదురాయం పర్వతాలలో మెలెరమ్ సమీపాన నిన్న లోయలో పడగా ఒకరు మరణించారు మరి 15మంది గాయపడ్డారు

వధువు కుమారి అక్కమ్మ తీవ్రంగా గాయపడగా ఆమెను మరి ఎనిమిది మందిని ఆసుపత్రిలో చేర్చారు

ప్రాంతీయాభివృద్ధిలో భాగంగానే పారిశ్రామిక వాడల రూపకల్పన

రిజర్వుబ్యాంకు డిప్యూటి గవర్నర్ వి. వి. దారి వివరణ

మద్రాసు, జూలై 17 (పిటిఐ)

పారిశ్రామికవాడల రూపకల్పనను రాష్ట్రాల పాంతీయ అభివృద్ధిలో భాగంగానే జరగాలని రిజర్వుబ్యాంకు డిప్యూటి గవర్నర్ భారత పరిశ్రమాభివృద్ధిబ్యాంక్ ఉపాధ్యక్షుడు శ్రీ వి వి దారి నేడిక్కడ అన్నారు

వెనుకబడిన పాంతాల అభివృద్ధికి రాష్ట్ర పభుత్వాలు సమకూర్చే ద్రవ్య ఆర్థిక సౌకర్యాలను పారిశ్రామిక వాడ కార్యక్రమాల ద్వారా సమన్వయ పరచాలని ఆయన సూచించారు

పారిశ్రామిక వాడలు విశాలవంతం కావడం అనేది వాటిని ఏర్పాటుచేసే చోటు వాటి నిర్వహణ ఆర్థిక పరిస్థితి, ఎప్పటికప్పుడు పనిని సమీక్షించడం మున్నగు అంశాలపై ఆధారపడి ఉంటుందని ఆయన అన్నారు

'హరిజనులపై దౌర్జన్య సంఘటనలపై వేర్వేరు దర్యాప్తులు సక్రమమే'

బీహార్ విధానసభ స్పీకర్ రూలింగ్

పాట్నా, జూలై 17 (యు ఎన్ ఐ

మాంఘీర్ జిల్లాలోని గాహాలోర్ గ్రామంలో మే 23న హరిజనులపై దౌర్జన్యాలు జరిగిన సంఘటనపై రాష్ట్రప్రభుత్వం విధాన సభ కమిటీ జరిపిన దర్యాప్తులు రెండూ సరైనవేనని ఇలా జరిపించడంలో తప్పులేదని బీహార్ విధానసభ స్పీకర్ శ్రీ హరినాథ్ మిశ్రా నేడు చెప్పారు

ప్రభుత్వం నియమించిన దర్యాప్తు సంఘం నివేదికను బయట పెట్టవద్దని ఆయన కోరారు

వేర్వేరు కమిటీల ద్వారా దర్యాప్తు జరిపించడంలో తప్పులేదని శ్రీ మిశ్రా ఎన్ ఎన్ పి, సభ్యుడు శ్రీ కర్పూరీ ఠాకూర్ లేవనెత్తిన పాయింట్ ఆఫ్ ఆర్డర్‌పై రూలింగ్ ఇస్తూ చెప్పారు

అవసరాలనుబట్టి వైద్య కళాశాలల్లో సీట్ల కేటాయింపు

భారతీయ వైద్య సంఘం రాష్ట్రశాఖ సూచన

కాకినాడ, జూలై 17 (పిటిఐ)

దరఖాస్తుకాలంలో వైద్య సిబ్బంది అవసరాలను దృష్టిలో ఉంచుకుని వివిధ వైద్య కళాశాలలో ప్రవేశాలకు సంబంధించిన అంతరాలను రూపొందించుకోవాలని భారతీయ వైద్య సంఘం రాష్ట్రశాఖ ఇక్కడ జరిగిన 14వ వార్షిక సమావేశంలో ప్రభుత్వాన్ని అభ్యర్థించింది

ప్రస్తుతం లేనిపోట్ల ప్రాథమిక వైద్య కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని సమావేశంలో ప్రభుత్వాన్ని అభ్యర్థించారు

ఔషధాల అక్రమాయిషీ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని ఈ సమావేశం అభ్యర్థించింది

ప్రస్తుతం విషతుల్యమైన మందులను గూడా అర్థతలుగల మెడికల్ ప్రాక్టీషనర్ల ప్రిస్క్రిప్షన్ లేకుండానే కొనుగోలు చేయడానికి అవకాశాలున్నాయని సమావేశంలో పేర్కొన్నారు

నాటు మందులను నిషేధించడానికి చర్యలు గైకొనాలని సమావేశంలో ప్రభుత్వాన్ని అభ్యర్థించారు

ఆస్తి పన్ను హెచ్చింపు పట్ల 'జనతా పక్ష తెలంగాణా' వ్యతిరేకత

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 17

"జనతాపక్ష తెలంగాణా" కార్యకర్తల గత ఆదివారంనాడు ఇక్కడ సమావేశమై ఆస్తిపన్ను హెచ్చింపడం-పట్ల తీవ్రమైన వ్యతిరేకత వ్యక్తంచేసింది పెరిగిపోతున్న ధరలను అదుపులో పెట్టవలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది

తెలంగాణాలోని వివిధ జిల్లాల నుండి ఈ సమావేశానికి ప్రతినిధులు హాజరైనారు శ్రీ వి నాగమల్లప్ప అధ్యక్షత వహించారు

రాష్ట్ర విభజన జరగాలన్న కోర్కె తెలంగాణా ప్రజలలో ఇంకా బలంగా ఉన్నదని ఆయన అన్నారు

23 నుండి 25 వరకు సుబ్రహ్మణ్యాలయంలో లక్షార్చనమహోత్సవాలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

సికిందరాబాద్, జూలై 17

స్కందగిరి, కామకోటి నగర్‌లోని శ్రీ సుబ్రహ్మణ్యస్వామి దేవాలయంలో ఈ నెల 23 నుండి 25 వరకు ఆదికృతికాయి లక్షార్చన మహోత్సవాలు జరుగుతాయి

23 నాడు ఉదయం ఆరుగంటలకు గణపతి హోమం, ఆ తర్వాత మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, లక్షార్చన ప్రారంభమవుతుంది 24 నాడు ఉదయం 7 గంటలకు రుద్రాభిషేకం ప్రారంభమవుతుంది లక్షార్చన కార్యక్రమం కొనసాగుతుంది 25నాడు ఉదయం ఆరు నుండి మధ్యాహ్నం 1 గంటవరకు మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం లక్షార్చన పరిసమాప్తి సాయంత్రం సుబ్రహ్మణ్యస్వామి ఊరేగింపు జరుగుతుంది.

'మధ్యప్రదేశ్ మంత్రుల రాజీనామాతో మిశ్రాకు సంబంధం లేదు'

తిరుగుబాటువర్గం నాయకుని ప్రకటన: రాజీనామా నిర్ణయానికి తిరుగులేదని స్పష్టీకరణ

జబల్‌పూర్ జూలై 17 (యు ఎన్ ఐ

శ్రీ సేఠీ మంత్రివర్గం నుండి రాజీనామా చేసిన మంత్రులలో పలుగురితో తాను సంప్రదించానని మధ్య ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ డి పి మిశ్రా నిన్న ఇక్కడ పత్రికా విలేకరులతో చెప్పారు

వారి నిర్యాణులు నిన్న అనంతరం రాజీనామాలను ఉపసంహరించుకోవాలని తాను వారిని కోరినట్లు ఆయన తెలిపారు మధ్యప్రదేశ్‌లో రాజకీయసంక్షోభం రానివ్వరాదని తాను వారికి చెప్పానని ఆయన అన్నారు

అయితే వారు మొండివైఖరితో ఉన్నారని రాజీనామాలు ఉపసంహరణకు తిరస్కరించారని ఆయన చెప్పారు

శ్రీ డి పి మిశ్రా తమనురాజీనామాచేయాలని పోత్సహించారన్న వాదన పొరపాటని రాజీనామా చేసిన వారిలో ఒకరైన పరిశ్రమల మంత్రి శ్రీ పరమానందభాయ్ పటేల్ నేడు అన్నారు

ప్రస్తుత పరిస్థితిలో తాను తన రాజీనామాను ఉపసంహరించుకోవడం లేదని ఆయన అన్నారు

ముఖ్యమంత్రి శ్రీ సేఠీకి తమకు మధ్య అభిప్రాయ భేదాలు ఏర్పడినందువల్లనే తాము రాజీనామా చేసామని ఆయన అన్నారు

ఖాళీగా ఉన్న హరిజన కాలనీలు

హైదరాబాద్, జూలై 17

హైదరాబాద్ జిల్లాలో పెద్ద పట్టణాలలో ఇటీవల నిర్మించిన హరిజన కాలనీలో ఇప్పు ఖాళీగా ఉన్నాయనీ ఈ ఇళ్ళలో చేరడానికి హరిజనులు వెనుకాడుతున్నారని జిలాపరిషత్ చైర్మన్ శ్రీ లోక్ రెడ్డి పరిషత్ స్థాయీసంఘ సమావేశంలో చెప్పారు

స్థాయీ సంఘ సమావేశానికి అధ్యక్షత వహించిన జిల్లాకలెక్టర్

కల్పలత
సూపర్ బజార్, హైదరాబాద్
అమ్మకానికి సిద్ధంగా వున్నది
దిగుమతి చేసుకోబడిన సర్కిలార్ ఫిల్మ్స్ ప్రిజిడెయిర్
20 శాతం డిస్కౌంటు
ఈ అవకాశాన్ని జారవిడుచకండి. వేడే విద్యేయండి, కొత్త సమూనాలలో వచ్చిన కంబోలు వస్త్రాలకు మా వస్త్రవిభాగాన్నితూడా సందర్శించండి
విదేశీ బాటీలుతూడా సమంజసమైన ఖరీదుకు లభించును
ఎస్ హేమాద్రి
మేనేజింగ్ డైరక్టరు

నూతన జీవితం! నూతన బలం!
మీ కోసం నిరీక్షిస్తున్నాయి!

మీకు బలహీనతను కల్గివుంటే భారతీయ సమాజపు, మరియు 25 సంవత్సరాల అనుభవంగల డాక్టర్ లాల్ (గవర్నమెంట్ రిజిస్టర్డ్)ను స్వయంగా సంప్రదించండి. మీరు అన్ని వయసులవారు మరియు క్లిష్టమైన వ్యాధులనుండి మిమ్మల్ని విముక్తుల చేస్తారు. మీకు నూతనజీవితం, సత్తువ బలం, సుఖమైన వివాహ జీవితానకు కావలసిన యౌవనం కల్గేలా చూస్తారు మందులతోనే కాకుండా ఎలక్ట్రిక్ మెషీన్లతో చికిత్సను చేయగలరు.
వేళలు:- ఉదయం 8-00 నుండి రాత్రి 8-00 గంటలవరకు
ఆదివారం కూడా తెరచి వుండును
డాక్టర్ లాల్, జనతా డిస్పెన్సరీ
ఖూనిస్ హోటల్ సమీపంలో, ఖుల్షాబవన్ ఎదుట, కాచిగూడ, హైదరాబాద్-27

ఎగ్జామినేషన్ బ్రాంచ్
ఉస్మానియా యూనివర్సిటీ
హైదరాబాదు-7 (ఆం ప్ర)

నం: 187/ఎగ్జామ్స్

ఉస్మానియా మెడిక్యులేషన్ X స్టాండర్డ్ పరీక్ష 28-7-1978 సోమవారం మధ్యాహ్నం 1-30 గంటలనుండి పరిశోధన క్రిమినల్ లాలో ముందుగా సూచించిన పేపర్ క్రమప్రకారం ఇదువరకువలెనే ఇందుమూలంగా పకటించబడినది

ఉస్మానియా మెడిక్యులేషన్ స్టాండర్డ్ పరీక్షకు అభ్యర్థులకు ముందుగానిచ్చిన హాల్ టికెట్లన్నియు రద్దుచేయబడినవని తెలియజేయడమైనది. కొన్ని కారణంవల్ల ఎక్కడికైతో వింత చేయబడిన కొత్త హాల్ టికెట్లు పనుతం వారికి ఏర్పాటు చేయబడిన పరీక్షాకేంద్రాల ప్రిన్సిపాల్స్‌కు పంపబడినవి. ముందుగా ఒరిజినల్‌గానిగాని లేదా డూప్లికేట్‌గానిగాని హాల్‌టికెట్లను తీసుకొన్నట్టి అభ్యర్థులు ఆయా కేంద్రాల వీర సూపరింటెండెంటు ఆ హాల్‌టికెట్లను వాపసుచేసి కొత్త హాల్ టికెట్లను తీసుకొనవలసినదిగా కోరడమైనది. పై పరీక్షకు హాజరవుతున్న అభ్యర్థులు పతి కాలేజికి ఎదురుగా తెలిపిన హాల్‌టికెట్టు నంబర్ల ప్రకారం ప్రస్తుత పరీక్షా కేంద్రములను గమనించవలసినదిగా తెలియజేయడమైనది.

సరళ నం.	ప్రస్తుతం అలాట్ చేయబడిన సెంటరు పేరు	హాల్ టికెట్ నంబరు
1.	నానక్‌రామ్ భగవాన్‌దాస్ సైన్స్ కాలేజి, హైదరాబాద్-2	1-150 4801-4819
2.	నిజామ్‌కాలేజి, హైదరాబాద్-1	151-200 4701-4702
3.	ఆంధ్రవిద్యాలయ కాలేజి, దోమలగూడ హైదరాబాద్	201-351
4.	న్యూసైన్స్ కాలేజి, బాగాయలగూడ హైదరాబాద్	401-550 4651-4652
5.	సర్దార్‌పటేల్ కాలేజి బాకర్‌టౌన్ సికింద్రాబాద్	551-700
6.	యూనివర్సిటి కాలేజి ఫర్ ఉమెన్, సుల్తాన్‌బజార్ హైదరాబాద్	701-900
7.	నవజీవన్ ఉమెన్స్ కాలేజి, రామ్‌కోట్, హైదరాబాద్	901-1050
8.	ఆంధ్ర మహిళాసభ, ఉమెన్స్ కాలేజి, హైదరాబాద్-7	1051-1150
9.	సెయింట్ ఫ్రాన్సిస్ ఉమెన్స్ కాలేజి, సికిందరాబాద్	1151-1350
10.	నవజీవన్ ఉమెన్స్ కాలేజి, రామ్‌కోట్ హైదరాబాద్	1351-1412
11.	అగర్వాల్ ఈవెనింగ్ కాలేజి, పద్మర్‌గట్టి, హైదరాబాద్-2	1501-1650 4526-4532
12.	ఇద్రుకా కాలేజి ఆఫ్ కామర్స్ (వగ ఉ) కాచిగూడ, హైదరాబాద్	1651-1800
13.	గవర్నమెంట్ సిటీకాలేజి హిమాయత్‌నగర్, హైదరాబాద్-2	1801-1950 మరియు 4751
14.	వివేకవర్ధనీకాలేజి (పగలు గొలికొండ, హైదరాబాదు	1951-2090 4501-4517
15.	హిందీ ఆర్ట్స్ కాలేజి, నల్లకుంట, హైదరాబాదు	2101-2221 2301-2415
16.	ఆర్ వి వి ఆర్ ఆర్ ఉమెన్స్‌కాలేజి బాగాయలగూడ, హైదరాబాద్	2500-2715
17.	సెకిందరాబాద్ సైన్స్‌కాలేజి మాసాబ్‌టాంక్, హైదరాబాద్	2801-2866
18.	యూనివర్సిటి కాలేజ్‌ఫర్ ఉమెన్, సుల్తాన్‌బజార్ హైదరాబాద్	2901-2989
19.	ధర్మవంత్ కాలేజి ఆఫ్ సైన్స్, యాకుత్‌పురా హైదరాబాద్	3001-3100
20.	హైదరాబాద్ ఈవినింగ్ కాలేజి, హైదరాబాద్	3101-3153
21.	ముంతాజ్ కాలేజి, మంకీపేట, హైదరాబాద్	3201-3325
22.	శంకర్‌లాల్ ధన్‌రాజ్ సిగ్నెడియా ఉమెన్స్ కాలేజి, పద్మర్‌గట్టి, హైదరాబాద్-2	3349-3475
23.	నవీన మహావిద్యాలయ ఉమెన్స్‌కాలేజి, ఎగ్జిబిషన్ గ్రౌండ్, హైదరాబాద్	3476-3600
24.	ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజి, సికిందరాబాద్	3601-3738
25.	శ్రీమతి సత్యమ్మ నరసింహారావు మెమోరియల్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజి లింగంపల్లి, హైదరాబాద్	3900-4348

ముందుగా ఒరిజినల్ హాల్‌టికెట్లు స్వీకరించబడ్డ అభ్యర్థులకు వారి దరఖాస్తు ఫారాలలో తెల్పిన చిరునామాకు పోస్టుద్వారా ఒరిజినల్ హాల్‌టికెట్లు ఇవ్వబడ్డవి వారు అయా కేంద్రాలకు ఈ హాల్‌టికెట్లను అందజేసి కొత్త హాల్‌టికెట్లను స్వీకరించి మరియు వానిపై ఫొటోలను అంటించవలెను.

అభ్యర్థులు వారికి అలాట్ చేయబడిన పరీక్షా కేంద్రాల ప్రిన్సిపాల్స్‌ను సంప్రదించవచ్చును

ఎట్టి పరిస్థితులలోనూ పరీక్షా కేంద్రాలను మార్చుకొనుటకు అనుమతింపబడదు

కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్

ప్రస్తుత ఆర్థిక విధానాన్ని కొనసాగిస్తే దేశంలో కల్లోలం ఏర్పడే ప్రమాదం

ప్రతిపక్ష కాంగ్రెస్ నాయకుడు అశోక్ మెహతా హెచ్చరిక

బెంగుళూరు, జూలై 17 (యు. ఎన్. ఐ)

పధాని శ్రీమతి ఇందిరగనుక ప్రస్తుత ఆర్థిక విధానాన్ని కొనసాగించిన పక్షంలో దేశంలో శాంతి భద్రతలు విచ్ఛిన్నమై సంక్షోభం ఏర్పడుతుందని పతిపక్ష కాంగ్రెస్ నాయకుడు శ్రీ అశోక్ మెహతా నేడు అన్నారు.

ఆర్థిక, రాజకీయ రంగాలలో ప్రస్తుత సంక్షోభానికి బాధ్యత కేంద్రానిదేనని ఆయన ఆరోపించారు

అధికారపక్షం తన తప్పును గుర్తించి ఆర్థిక విధానాన్ని తీవ్రంగా మార్చు లేనుంద. ఆయన ఆధ్యాపం నలిబుచ్చారు అలా చేయడంలో అధికారపార్టీ విఫలమైతే భవిష్యత్ కార్యాచరణ గురించి పజలే నిర్ణయించుకుంటారని ఆయన అన్నారు.

పధాని సలహాదారులు నిష్ప్రయోజకులు అని ఆయన అన్నారు

శ్రీమతి ఇందిర తనపార్టీని దక్కించుకోలేక, పతిపక్ష కాంగ్రెస్ పక్షత్వ మౌలిక విధానాలకు అర్థం వస్తున్నట్లు నిందిస్తున్నారని శ్రీ అశోక్ మెహతా అన్నారు

ప్రస్తుత దయోల్బణం సమస్య పరిష్కారానికి కొన్నిరకాల నోట్లను రద్దు చేయడమే పరిష్కార మార్గమా? అని కొందరు విలేకరులు ప్రశ్నించగా "అది సాధ్యంకాదు" అని శ్రీ మెహతా సమాధానమిచ్చారు.

వనస్పతి, తదితర వంటనూనెల ధరలు పెరుగుదలను ప్రస్తావించి, గత ఏడాది పి ఎల్. 480 పథకం కింద అమెరికా ఇవ్వజూపిన సోయాబీన్ నూనెను దిగుమతి చేసుకుని ఉంటే ఈ పరిస్థితి వచ్చి ఉండేది కాదని ఆయన అన్నారు.

పధాని శ్రీమతి ఇందిరను కొంగిండి లోక్‌సభకు మళ్ళీ ఎన్నికలు జరిపించాలని కొందరు పతిపక్ష కాంగ్రెస్‌వాదులు చేసిన సూచనను ఆయన అంగీకరించలేదు

దీని వల్ల ప్రస్తుత ఆర్థిక సంక్షోభం తొలగిపోదని, ప్రస్తుత సంక్షోభం తొలగిపోనాటంటే విధానాల మార్పువల్ల మాత్రమే సాధ్యమని ఆయన అన్నారు.

కోర్కెలసాధనకై 25న విద్యుచ్ఛక్తి సిబ్బంది దేశవ్యాప్త సమ్మె

న్యూఢిల్లీ జూలై 17 (యు ఎన్.ఐ)

కోర్కెల సాధనకై అఖిలభారత విద్యుచ్ఛక్తి సిబ్బంది సమాఖ్య సభ్యులు ఈ నెల 25న దేశవ్యాప్తంగా ఒకరోజు లాంఛన పాయంగా సమ్మె చేస్తారు

అన్ని రాష్ట్రాలకు చెందిన ఎనిమిది లక్షల మంది విద్యుచ్ఛక్తి కార్మికులు తమ ఇబ్బందులను కోర్కెలను తెలియజేస్తూ అధికారులకు గత మార్చిలో వినతిపత్రాలు మర్పించారు. కేంద్ర జల, విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి డాక్టర్ కె.ఎల్. రావు కార్మికుల కోర్కెల పరిష్కారానికి హామీఇచ్చినప్పటికీ ఇంతవరకు కూడా సమస్యలు అపరిష్కృతంగానే ఉన్నందున సమ్మె చేయక తప్పడంలేదని సమాఖ్య ఉపాధ్యక్షులు శ్రీ కె.జి శ్రీనివాస నేడొక పకటనలో తెలిపారు

విద్యుచ్ఛక్తి రంగంలో ఉద్యోగుల జీతాలు అస్వస్థంగా ఉన్నాయి జాతీయ విద్యుచ్ఛక్తి గ్రిడ్ ఏర్పాటుకు రావ్ పభుత్వాలు వ్యతిరేకించడం ద్వారా ఇటు విద్యుచ్ఛక్తి పరిశ్రమకు, అటు సామాన్య పజానీకానికి కూడా ఇబ్బందులను కలుగ చేస్తున్నట్టు ఆయన విమర్శించారు

అన్ని రాష్ట్రాల విద్యుచ్ఛక్తి బోర్డు సిబ్బంది కూడా సమ్మె నోటీసులను అధికారులకు అందజేసినట్టు శ్రీ శ్రీనివాస తెలియజేసారు

విద్యాసంస్థలకు ఆదబిట్రస్ట్ విరాళాలు

హైదరాబాదు, జూలై 17 (యు ఎన్.ఐ.)

ఉర్దు సాహిత్యం అభివృద్ధి ఆశయంగా కల "అదబి ట్రస్ట్" ఉర్దు ఆర్ట్సు కాలేజీకి రెండువేల రూపాయలు, వరంగల్ ఇస్లామియా జూనియర్ కాలేజీకి వేయిరూపాయల విరాళం పకటించింది.

శ్రీ వంసుద్దీన్‌కాజాబ్, శ్రీ విఖార్‌అలీల్ అనేక రచయితలు తమ రచనలు పచురించుకోవడానికై 500రూపాయలవంతున ట్రస్ట్ మంజూరు చేసింది

స్వర్గీయ మఖ్దూమ్ కవితా సంకలనం "విసాతెరస్" విక్రయం ద్వారా వచ్చిన 716రూపాయలు మఖ్దూమ్ సతికి ఇవ్వాలని కూడా ట్రస్టీలబోర్డు నిర్ణయించింది.

జాతీయరహదారి అభివృద్ధి పథకాలు ఈ ఏడాది పూర్తి

న్యూఢిల్లీ, జూలై 17 (యు.యన్.ఐ)

నాల్గవ పణాళికలో చేర్చిన జాతీయ రహదారుల అభివృద్ధి పథకాలన్నీ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనే పూర్తవుతాయని భావిస్తున్నారు.

దేశంలోని మొత్తం రోడ్డు నిడివిలో జాతీయ రహదార్ల నిడివి10శాతం మాత్రమే ఉన్నా మొత్తం రవాణాలో 30 నుండి 40శాతం వరకు వీటిద్వారానే సాగుతుంది.

సత్యనారాయణస్వామి ఆలయ గర్భగుడి ద్వారం స్థాపన

హైదరాబాద్, జూలై 17

రామంతపురం ఇందిరానగర్‌లోని సత్యనారాయణస్వామి దేవాలయం గర్భగుడికి ఈ నెల 9వ తేదీన శాస్త్రోక్తంగా ద్వార స్థాపన జరిగింది. ఆలయ కమిటి పధాన శ్రీ హెచ్ జి. ఇమారతి ఈ సందర్భంలో అన్ని ఏర్పాట్లు చేసారు.

సైదాబాద్ పూసల సంఘం

హైదరాబాద్, జూలై 17

సైదాబాదు పూసల సంఘం సర్వసభ్య సమావేశము ఆదివారంనాడు శ్రీ మూతల గంటి నారాయణ అధ్యక్షతన జరిగినది.

నూతన సంవత్సరమునకు కార్యవర్గ సభ్యులుగా దిగువ పేర్కొన్నవారు ఎన్నికైనారు

శ్రీకావేటి వేంకటస్వామి అధ్యక్షులు శ్రీ కోంవేంకటేశం, ఉపాధ్యక్షులు శ్రీ కావేటి యాదగిరి, కార్యదర్శి శ్రీ కావేటి బాలయ్య, సహాయకార్యదర్శి శ్రీ కావేటి [illegible] కోశాధికారి

ముస్లిం మతోన్మాద ప్రమాదంపై జనసంఘ్ నాయకుని హెచ్చరిక

ముంబై, జూలై 17 పి.టి.ఐ; (యు.ఎన్.ఐ)

ముస్లిం మతోన్మాదం తిరిగి అనేక వేషాలలో వెర్రితలలు వేస్తున్నదని జనసంఘ్ నాయకుడు శ్రీ అటల్ బిహారీ వాజపేయి అన్నారు.

ఎన్నికలలో ప్రయోజనాల కోసం కాంగ్రెస్‌పార్టీ ముస్లిం మతోన్మాదానికి సహాయ పడుతోందని ఆయన తమ పార్టీ సాధారణ మండలి సమావేశంలో రాజకీయ తీర్మాన పై చర్చ ప్రారంభిస్తూ అన్నారు.

జాతీయ సమైక్యతపట్ల కాంగ్రెస్‌కు నిజంగా గౌరవం ఉంటే కేరళలో ముస్లిం లీగ్‌తో పొత్తు తెంచుకోవాలని ఆయన అన్నారు.

ముస్లిం లీగ్ నాయకులు కాంగ్రెస్‌ను పిచ్చివ్యక్తులుగా చేయాలని సంకల్పించుకున్నారని, వారి కబంధ హస్తాలనుండి కాంగ్రెస్‌వాదులు సమయం ఉండగానే బయట పడాలని ఆయన హెచ్చరించారు

రాష్ట్రాలలో సుస్థిర మంత్రి వర్గాలు ఏర్పాటు చేస్తామని పధాని చేసిన పకటన వమ్మై పోయినదని ఆయన అన్నారు

1972లో ఎన్నికలు జరిగిన అనంతరం ఏడాదిన్నర కాలంలోనే దేశం అంతటా అస్థిరత్వం, కల్లోలం అలుముకున్నదని ఆయన చెప్పారు ప్రస్తుత పరిస్థితి కొనసాగితే వచ్చే ఎన్నికలవాటికి శాంతి భద్రతల పరిస్థితి హీనంగా తయారు కావచ్చునని ఆయన అన్నారు

ఇటీవల యు.పి.లో పొడుచు పోలీసుల అల్లరరులు ప్రస్తావించి, పోలీసు శాఖలోను సైన్యంలోను పీడ్‌యూనియన్ కార్యకలాపాలు, లేక జేరసారాల విధానానికి ఈ సంపు సుముఖంగా లేదని ఆయన అన్నారు అయితే వారూ మనుషులేనని వారికి సమస్యలుంటాయని అయనచెప్పారు తమ జీవన పరిస్థితుల మెరుగుదలకు సూచనలు చేయాలని కాదు కావిందవచ్చని ఆయన అన్నారు ఇదుకోసం సిబ్బంది సంఘాలు ఏర్పాటు చేసుకోవచ్చునని ఆయన అన్నారు.

దేశంలో విద్యావిధానం జాతీయ దృక్పథంతో ఉండాలిగాని, మతోన్మాద దృక్పథంతో కాదని ఆయన అన్నారు

మతం పేరిట ఉండే విశ్వవిద్యాలయాలను రద్దు చేయాలని ఆయన అన్నారు. ఇటువంటి యూనివర్సిటీలు ఉండటం పమాదకరమేకాక ఇది విద్యారంగం పురోగమనానికి విఘ్నం దేస్తుందని ఆయన అన్నారు.

ఉత్తర పదేశ్‌లో ఉర్దూ అధ్యయనానికి పభుత్వం "అంతులేని పాధాన్యత" ఇవ్వడం పద్ధతిని ఆయన విమర్శించారు. వచ్చే ఎన్నికలలో పయోజనాల కోసం పభుత్వం తుదర్థ గైకొన్నదని ఆయన అన్నారు.

మహబూబ్ నగర్ జిల్లాలో ఇంకా నీటి కొరత

కరువుపనులు మరి 3నెలలు కొనసాగించాలని పరిషత్ చైర్మన్ విజ్ఞప్తి

(ఆంధ్రభూమి విలేకరి)
మహబూబ్‌నగర్, జూలై 17

పెద్దగా వర్షాలు పడనందువల్ల మహబూబ్‌నగర్ జిల్లాలో నీటి కొరత యథాపకారం ఉన్నదనీ, బావులలోనూ నీరు లేదనీ, బోరు బావులలోనూ ఇంకవరకు నీరు రాలేదనీ జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ కె కె రెడ్డి చెప్పారు

"అనావృష్టి పరిస్థితి ఇంకా కొనసాగుతున్నది. మరి మూడు వారంలోగా వేరే వంట పట్టే అవకాశం కూడా లేదు." కాబట్టి కరువు పనులు మరిమూడు నెలలు కొనసాగించాలనీ, దీనికోసం అదనంగా నిధులు కేటాయించాలనీ ఆయన పభుత్వానికి విజ్ఞప్తి చేసారు

ఇంకా పది పదిహేనురోజులు ఇలాగే వర్షాలు పడకుండా ఉండే పంటలు కూడా దెబ్బతినే పమాదం ఉన్నదని ఆయన అన్నారు

కొల్లాపురం తాలూకాలో ఒక భాగంలో ఇటీవల వచ్చిన వరదల వివరాలు ప్రస్తావించి ఇది ఎగువన అచ్చంపేట తాలూకాలోని కొండల నుండి వచ్చిన నీరనీ, కొల్లాపురం తాలూకాలో నీటికొరత ఇంకా తీవ్రంగానే ఉన్నదనీ, బావులలో ఇంకా నీరు రాలేదనీ ఆయన అన్నారు

వర్షపాతం గురించి పభుత్వం చెప్పే లెక్కలు సత్యదూరంగా ఉన్నాయనీ దీనికై పభుత్వం అవలంబించే పద్ధతిమారి యదార్థపరిస్థితి తెలియజేయడానికి పరిశీలనకు ఏర్పాటు ఉండాలనీ తాలూకా కేంద్రంలో ఉంటే సరిపోదనీ ఆయన అన్నారు

అపహరించబడిన బాలికను పోలీసులు కాపాడినట్లు వెల్లడి

(ఆంధ్రభూమి పతినిధి)
హైదరాబాద్, జూలై 17

ఇటీవల ఒక న్యాయవాది కుమారుడు అపహరించిన మైనర్ బాలికను పోలీసులు కాపాడారు

14 సంవత్సరాల వయసుగల బాలిక అనే బాలికను మునీర్‌ఇక్బాల్ అనే అతను ఈనెల 12వ తేదీన దబీర్‌పురా నుండి అపహరించుకు పోయాడు. పోలీసులు దీనిపై దర్యాప్తు పారంభించారు. మునీర్‌ఇక్బాల్, బాహెరాలో కలసి బేగంపేటలోని ఒక ఇంటిలో ఉండగా పట్టుకున్నారు.

నిందితుణ్ణి పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారు శ్రీ గణపతిరావుతోపాటు పర్యవేక్షణలో డాగర్‌హుడ్ సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీ దత్తారామకోటి ఈకేసు దర్యాప్తుచేసారు

ధరలను అదపు చేయాలని కోరుతూ చార్మినార్‌వద్ద ధర్నా

హైదరాబాద్, జూలై 17 పి.టి.ఐ)

ధరల అదుపుదల అవసరతను పభుత్వ దృష్టికితెచ్చే నిమిత్తం అఖిలపక్ష కార్యాచరణసమితి నేడు చార్మినార్‌వద్ద 12గంటలసేపు ధర్నాజరిపింది శ్రీయుతులు అమీర్‌రాయ్, సయీద్దీన్ఎ.వెసి, జీతల్ సింగ్‌లష్కరి, మువ్వగుపాటి తదర్నాలో పాల్గొన్నారు.

కొత్తగా ఏర్పడిన "దామజంద్‌వాలా సమితి" ధరల అదుపుదలకు వెంటనే చర్యలు గైకొనాలని కోరుతూ రాష్ట్ర గవర్నర్‌కు ఒక మెమొరాండం సమర్పించింది.

లక్షలాదిభక్తులుపాల్గొన్న సికిందరాబాద్‌మహాంకాళి జాతర సమాప్తి

(ఆంధ్రభూమి పతినిధి)
సికిందరాబాద్ జూలై 17

సికిందరాబాద్ నగరంలో అతిగే అతి ముఖ్యమైన పండుగలలో ఒకటైన మహాంకాళి బార్కోత్సవాలు గత ఆది సోమవారాలు రెండు రోజుల పాటు అతివైభవంగా జరిగాయి అంటనగరాలు, కటాంట్ నుండి పొంగాలు నుండి కాకుండా నగర శివార్లలో గల పెక్కు గ్రామాల నుండి వచ్చిన లక్షలాది మంది భక్తులు తమ ఉత్సవాలలో పాల్గొన్నారు అమ్మవారి దేవాలయం వద్ద మొత్తం సికిందరాబాద్ నగరమంతా కదలివచ్చినట్లు కనిపించినది

నగర నడి గర్భంలో వెలసి వందసంవత్సరాలుగా భక్తులకు వర పసాదినిగా నిలచిన శ్రీ ఉజ్జయిని మహాంకాళి దర్శనానికై దాదాపు రెండు లక్షల మంది భక్తులు ఒక క్రమ పద్ధతిలో ఆయలంలో పవేశించారు మొక్కులు చెల్లించుకున్నారు.

దేవాలయ ధర్మకర్తలు బోర్డు సభ్యులు శ్రీయుతులు అమ్మవారిలో నాగభూషణం (అధ్యక్షుడు) ఎ. రాజయ్య, ఎ. మంతయ్య, ఎం కె రాములు, సుఖదేవ్, శ్రీమతి రాజమణిదేవి (శాసనసభ్యురాలు) యా తమలకు ఎట్ట ఇబ్బంది కలుగకుండా ఏర్పాటు చేసారు.

శ్రీ బి ఆర్. లక్ష్మయ్య, మాజీడిప్యూటి మేయర్ శ్రీ ఎం. రామచంద్రయ్య నాయకత్వంలో దక్కన్ మానవసేవాసమితి, ఆర్యసమాజ్, కేశవులు హెచ్చులునకు చెందిన స్వచ్ఛంద సేవకదళం ఎక్కడ కూడా ఎలాంటి అల్లర్లు అవాంఛనీయసంఘటనలు జరుగకుండా చూసారు

నిండు నీళ్ళ బిందెను నెత్తిన పెట్టుకొని వేలాదిమంది మహిళలు గుడిచుట్టు పదక్షిణలు చేసారు అందంగా అలంకరించిన బండ్లనుకూడా దేవాలయంచుట్టూ ఊరేగించారు

దక్కన్ మానవసేవాసమితివారు పత్రతోరణాలతో వాలుగుడిక్కులా వాలు గుడ్డాలు నిర్మించారు. విద్యుత్ మగ్గురు వాతలు కీర్తిశేషులు బెల్లె జగదీశ్వరయ్య కుమారస్వామి, రమణ, వేదాలను సంస్కృతం నుండి తెలుగులోకి అనువాదం చేసిన పభ్యాత ఆర్యసమాజ పండితుడు స్వర్గీయ అన్నే కేశవాచార్య చిత్రపటాలను అలంకరించారు

కాశీ మాతకు గొర్రెలు, మేకలను బలి ఇవ్వడాన్ని రద్దుచేసి సాత్వికహూణను పవేశపెట్టారు

మాజీమంత్రి శ్రీ టి. అంజయ్య శ్రీయుతులు ఎన్. రామచందర్‌రెడ్డి, అన్నం విశ్వనాథం, ఎన్. ఆర్ వెంకటేశం, పి రంగాపాండు, వై. ఎస్ రావు, కె.ఎన్. నారాయణ, శంకరరావు దేశాయి, ఎం. నారాయణరావు, ఎ సర్దార్‌సింగ్, సి. టి. శివలింగం, కె. రామదాసు తదితరులు ఉత్సవానికి హాజరయిన పముఖులలో ఉన్నారు

వాతావరణం పొడిగా ఉన్నందున దేవాలయం చుట్టుపక్కల పాంతాలలో వందలాది తొమ్మలు తదితర దుకాణాలు వెలిసాయి గాంధీజీ జీవితానికి సంబంధించిన తొమ్మలాలు, బుర్రకథ, హరికథ తదితర సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసారు. పోమవారం ఉదయం అమ్మవారిని ఏనుగుపై ఊరేగించారు.

జననేదోహంలో తప్పిపోయిన వందమంది పిలలను వాలంటీర్లు వారివారి తలిదండ్రులకు అప్పగించారు. వాలంటీరు, పోలీసులు ఎంత జాగరూకగా ఉన్నప్పటికీ దొంగతనాలను అరికట్టలేకపోయారు దేవాలయంలోపల ఒక కంఠాహారాన్ని, చేతి గడియారాన్ని, బంగారు ఉంగరాలను దొంగిలించారు అయితే లోపలేఉన్న మహిళా డిటెక్టివ్ పోలీసులు ఈదొంగలను పట్టుకొని మహాంకాళి పోలీసుస్టేషనపోలీసులకు అప్పగించారు

పోలీస్ డిప్యూటికమిషనర్లు శ్రీయుతులు విజయ రామారావు, ఎన్ ఎస్ మూర్తి, అసిస్టెంట్ కమిషనర్ శ్రీ శేషగిరిరావు, సర్కిల్ ఇనస్పెక్టర్ శ్రీ నరసింహారెడ్డి ఆధ్వర్యాన మహాంకాళి స్టేషన్ పోలీసులు శాంతి, దృఢతం పదర్శితని కాపాడారు. వివిధ కారణాలచేత యాభయి మందిని పోలీసులు నిర్బంధించారు.

నిజాంసాగర్‌లో నీరు బాగాతక్కువగా ఉన్నట్లు కలెక్టర్ వెల్లడి

(ఆంధ్రభూమి విలేకరి)
నిజామాబాద్, జూలై 17

నిజాం సాగర్ పాజెక్టు రిజర్వాయర్ కట్ట నిర్మాణంలో 26 టి. ఎం సి. ఉండేదని అయితే ఇపుడు మేటలు వేసుకుపోయి నందున అది 11 టి ఎం. సి. కి తగ్గిపోయినదని నిజామాబాద్ జిల్లా కలెక్టర్ శ్రీ ఎన్ కె సురోయా చెప్పారు

ఇటీవలి వర్షాల వల్ల రిజర్వాయర్‌లోకి 4 టి. ఎం. సి. ల నీరు మాత్రమే వచ్చినదనీ ఇది నెల రోజులకు మాత్రమే సరిపోతుందని ఆయన తెలిపారు

నీటి పరిస్థితిపై జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ రాజారెడ్డితోను ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ వెంకటేశంతోను ఆయన చర్చలు జరిపారు నీటిని ఇపుడే వదలాలని నిర్ణయంగైకొనరాదని కూడా తెలియజేసారు ఆయన తెలిపారు. వివిధ అంశాలను పరిశీలించిన తరువాత ఈ నెల 26వ తేదీపై తుది నిర్ణయం గైకొంటామని ఆయన తెలిపారు

రాష్ట్రసమస్యవిషయంలో కేంద్రవైఖరిలో మార్పు: బసిరెడ్డి వివరణ

(ఆంధ్రభూమి విలేకరి)
విశాఖపట్టణం, జూలై, 17

రాష్ట్ర సమస్య విషయంలో కేంద్ర వైఖరిలో మార్పువచ్చినదని ప్రత్యేకాంధ్ర రాష్ట్ర కాంగ్రెస్ కార్యాచరణ సమితి నాయకులు శ్రీయుతులు పి. బసిరెడ్డి బాలిరెడ్డి కృష్ణమూర్తి నాయుడు నిన్న సాయంత్రం ఇక్కడ పత్రికా విలేకరులతో అన్నారు

రాష్ట్ర సమస్యకు పరిష్కార మార్గం చూపించవలసిందిగా మొదట్లో కేంద్ర నాయకులు మమ్ము కోరారు. ఇపుడు కేంద్రమే సమస్య పరిష్కారానికి మార్గం కనుగొనడానికై అంగీకరించినది. ఇక తమ వైఖరి గురించి పునరాలోచించుకొని సమైక్య రాష్ట్ర పరిధిలో సమస్యకు శాశ్వత పరిష్కారంకుదుర్చడానికై సూచించే పతిపాదనలగురించి పరిశీలించవలసిందిగా కేంద్రం మమ్ము కోరినదని వారు చెప్పుకున్నారు.

రాష్ట్రాన్ని విభజిసే దాని పభావం ఇతర రాష్ట్రాలపై కూడా ఉంటుందని కేంద్ర నాయకులు అని పాయ పడారేకాని ఆంధ్రపదేశ్ విభజనను వారు తిరస్కరించలేదని శ్రీ బసిరెడ్డి, శ్రీ కృష్ణమూర్తి నాయుడు వివరించారు.

డబ్బుకోసం పసిపాప అపహరణ

త్రివేండం, జూలై 17 (పి.టి ఐ)

ఇక్కడ వైద్యకళాశాల సమీపంలోకల పాటమ్‌లో కొందరు వ్యక్తులు ఏడాదిన్నర వయసుగల పసిపాపను అపహరించారు.

26వేల పరిహారం చెల్లిసే పాపను విడుదల చేస్తామనివారు ఒకలేఖ బాసిపెట్టి వెళ్ళారు ఈ సంపటన నిన్న ఉదయం జరిగిందనీ మూడురోజులలోగా పరిహారం చెల్లించాలని వారు కోరారు.

ఫ్రెంచి అణ్వస్త్రపరీక్షల పట్ల చిలీ నిరసన

శాంటియాగో, జూలై 17 (ఎ. పి.)

పసిఫిక్‌లో తిరిగి అణ్వస్త్ర పరీక్షలు జరపాలని ఫ్రాన్స్ తలపెట్టడంపట్ల చిలీ, వగాఢమైన నిరాశాన్ని వ్యక్తం చేసింది. పసిఫిక్ సముద్రం స్వేచ్ఛామండలమనీ అక్కడ పదేశం అణ్వస్త్రపరీక్షలు జరపరాదనీ, ఇతరదేశాల నౌకలు, విమానాల రాకపోకలపై నిషేధం విధించరాదనీ అధ్యక్షుడు సాల్వడార్ అలెండీ అన్నారు.

బహిరంగ పకటన
మెస్సర్స్ ఆంధ్ర బాంక్ డివిజన్ ఆఫ్ ఎఫ్.ఎం.సి ఫైనాన్షియల్ లిమిటెడ్, హైదరాబాద్ బ్రాంచ్‌లు మేనేజర్ శ్రీ ఐ పాటి ఖరీదు 1-7-1978 తేదీనుండి కంపెనీతో పట్ల సంబంధములు లేవు ఈ దృష్ట్యా 1-7-78 తేదీనుండి శ్రీ ఖరీదు కంపెనీ తరపున బాంకువ్యాపార సంబంధ రాదనియు లేదా బాంకు తరపున ఏదో కమిటీ మెంబరు చేయరాదని గమనించ వలెనని పకటించడమైనది.
(R-6371)

సుప్రసిద్ధ గరుడ చికిత్సా కేంద్రము
శ్రీ పరుచూరి కరుణాకరరావు పెద్దకి కన్నాముందు "లత" పెద్ద తరుణాలకు మీకు సంతానం లేకపోతే బలహీనత "లేక" అంటుబ్యాధులు గమనించినట్లయితే దాదాపు ఎంతో నష్టము. మీ వైవాహిక జీవితాన్ని ఆరోగ్య పదంగా గడుపుటకు మూర్తి దర్శకులు శ్రీ డా॥ దేశముఖ్ ఎల్.ఎ ఎం. ఎస్ ను సంప్రదించండి.
నరమల బలహీనతకు ఎలక్ట్రిక్ మెషనుతో చికిత్స చేయబడును
బసంత్ క్లినిక్
కాచిగూడ హైదరాబాద్
బసంత్ టాకీస్‌రోడ్, హైదరాబాద్
సమయం:- ఉదయం 9-00 నుండి రాత్రి 8-30 వరకు
నోటు:- ఆదివారముకూడా తెరిచియుండును

పూర్తియౌవనం పొందండి
అత్యంతాదునికి విద్యుత్ పరికరాలతో చికిత్స చేయబడును నరముల బలహీనతకు వెంటనే పభ్యాతి గాంచిన డాక్టర్ రాజాను సంప్రదించి కోల్పోయిన జీవితాన్ని ఆరోగ్యాన్ని పొందండి. అత్యంత కీనుల విషయంలో 12 గంటల సమయం బాగున్నవేళలు: ఉ 9-00 నుండి రాత్రి 8-30

అంజలి

రోజూ ఉదయం 10-30 గంటలకు

"పరమానందయ్య శిష్యులకథ"

తిరు. టి రామారావు కె ఆర్ విజయ

ఎల్ విజయలక్ష్మి, పద్మనాభం

Prabhat

రోజు ఉదయం 11-30 గంటలకు

మొదటిసారిగా ఉదయం ఆటలో

18 19 తారీఖులలో

సంపూర్ణ రామాయణం

తరువాత మార్పు "ఏకవీర"

32వ సంయుక్త వారం

జగపతి ఆర్ట్ పిక్చర్స్

బంగారు బాబు

ఈస్టుమన్‌కలర్

జగత్-సెదాబాద్

రోజూ 3 ఆటలు 11-30 6-15 9-30

జవహర్-జగిత్యాల

అన్నపూర్ణ రిలీజ్

14వ సంయుక్త వారం

ప్రకాష్ మూవీస్

జంజీర్

ఈస్టుమన్‌కలర్

అమితాబ్‌బచన్ జయబాదురి, అజిత్ బిందు

పాణ్ ఓంప్రకాష్

రోజూ 3-15, 6-30 9-30

విశ్రాంతి

ఎయిర్‌కండిషన్ హైదరాబాద్

8వ సంయుక్త వారం

శ్రీ కె విలిన్

అనురాగ్

ఈస్టుమన్‌కలర్

సంగీతం: ఎస్ డి. బర్మన్

అశోక్‌కుమార్ వినోద్‌మెహ్రా

మౌషిమ్ ఛటర్జీ, మాస్టర్ సత్యజిత్ మూవీస్

రాజేష్‌ఖన్నా

దిల్‌షాద్ శ్యామ్ సుధ

రోజూ 3 ఆటలు 8-30, 6-30, 9-30

అడ్వాన్స్ బుకింగ్ ఉ 11-00 నుండి

1-00 గంట మరియు ఆటల వేళల్లో

మినర్వా

19వ తేది గురువారం వరకు రోజూ

3 ఆటలు 12-30, 6-30 9-30

ఆటల వేళల్లో అడ్వాన్స్ బుకింగ్ గలదు

వేలాది ప్రేక్షకుల్ని ఆకర్షిస్తోంది!

త్వరలో సమర్పించు

"కీమత్"

(ఈస్టుమన్ కలర్)

(రివైజ్డ్ (ఎ

సంగీతం: లక్ష్మీకాంత్ ప్యారేలాల్

ధర్మేంద్ర, రీనా, ప్రేమ్‌చోప్రా రాజేంద్ర

బాబ్, జయశ్రీ టి పద్మప్రియా రంజిత్

రామకృష్ణ 35 ఎం ఎం

స్కైలైన్ ఆశా

రోజూ 3 ఆటలు 3-15 6-30, 9-30

సంగీత్

రోజూ 3-30, 6-30, 9-30

BALAJI

CHITRA MANDIR (CINEMA)

నేడు రేపు

ఉదయం 11-30 గంటలకు

పగసాధిస్తా

తా: కృష్ణ విజయనిర్మల, సత్యనారాయణ

జ్యోతిలక్ష్మి రాజబాబు

ప్రకాష్-మంగళ్‌హాట్

నేడు, రేపు

ఉదయం 11-30 గంటలకు

శ్రీకృష్ణ విజయం

తా ఎన్ టి రామారావు జయలలిత

జమున కాంతారావు ఎస్ వి రంగారావు

హేమమాలిని

నేడే చూడండి

కృష్ణ సమర్పించు జయ పిక్చర్స్

పండంటి కాపురం

ఈస్టుమన్‌కలర్

రోజూ 6-00 9-30

స్వామి-నానక్‌నగర్

8వ సంయుక్త వారం

మహావిజ్ఞ పొడక్షన్స్

శ్రీవారు మావారు

స్క్రీన్‌ప్లే దర్శకుడు

బి ఎస్. నారాయణ

రోజూ 8 ఆటలు: 2-30 6-00 9-30

బాలాజీ — సెలెక్ట్

ముషీరాబాద్ — కొల్లూరు

లక్ష్మి — శ్రీనివాస్

వరంగల్ — అమ్మా

డ్రీమ్‌లాండ్

మూడవ నాటకరు మరియు కొండ

పిస్టలు అమర్చబడినవి

రోజూ 6-30 9-30

జులై 20వ తేదీనుండి

'షర్మిలి'

(కలర్)

శ్రీకృష్ణపూర్ రాణి

ఆరు 2 రోజులు లేవర్

20వ సంయుక్త వారం



నూర్ మహల్-అంబర్‌పేట

రోజూ 3 ఆటలు 11-30 6-15 9-30

శ్రీనివాసపిక్చర్స్‌ప్లాన్ బాలాజీ

రామచంద్రపురం — సిద్దిపేట

32వ సంయుక్త వారం

అమర్-చిలకలగూడ

రోజూ 3 ఆటలు 3-30, 6-15, 9-30

వేణుగోపాల్-పాలవంట

తదుపరి మార్పు

కమల్ — రామేశ్వర్

హైదరాబాద్ — సిద్దాలగూడ

మాస్కో, పెకింగ్ మధ్య నేరుగా విమాన సర్వీసు ఏర్పాటు

మాస్కో జూలై 17 (ఎ పి)

మాస్కో, పెకింగ్ మధ్య నేరుగా విమాన సర్వీసు నడపడానికి రష్యా చైనాల మధ్య అంగీకారం కుదిరినట్లు టాస్ వార్తా సంస్థ తెలుపుతున్నది

ఒప్పందం పై రెండు దేశాలు సంతకాలు చేశాయని ఆవారం పేర్కొంటున్నది

ఇదివరలో ఇర్కుట్స్క్ మీదుగా మాస్కోనుండి పెకింగ్ సోవియట్ సంస్థ విమాన సర్వీసులను వారానికి ఒకపర్యాయం నడుపుతు దేవ

ఇప్పుడు రష్యా - చైనా విమానయాన సంస్థలు ఈ సర్వీసులను నడుపుతాయి

విమానయాన ఒప్పందం రెండుదేశాల మధ్యగల వైరాన్ని తగ్గిస్తుందనడానికి సూచనలేవీ వ్యక్తంకాలేదు రష్యా-చైనా సరిహద్దు వర్చులో పురోగతి ఏమీలేదని ప్రధాని కోసిగిన్ ఇటీవల భారత పార్లమెంటరీ ప్రతినిధివర్గానికి తెప్పారు

ఆకాశవాణి

గురువారం

19-7-1973

హైదరాబాద్-ఎ

ప్రసారము 1

ఉ: 6-00 వందేమాతరం 6-04 మంగళధ్వని కార్యక్రమ వివరణ 6-10 భక్తరంజని 6-40 సూక్తిముక్తావళి 6-45 వాద్యగోష్ఠి 6-55 హిందీపాఠం 7-04 కార్యక్రమ వివరణ 7-15 సంస్కృత పరిచయము 7-30 ఎస్ఎల్ఎస్ శాస్త్రి వయోలిన్ 7-40 హిందీ పాఠం 7-45 సంగీత శిక్షణ (విజయవాడ నుండి రిలే) 8-20 పి మునిరామయ్య నాదస్వరం 8-00 ప్రసార సమాప్తి

ప్రసారము 2

మ: 11-45 మాధ్యమిక పాఠశాలలకు (విజయవాడ నుండిరిలే 12-05 ఎస్.ఎల్ఎస్ శాస్త్రి వయోలిన్ 12-20 హిందీ పాఠం 12-40 కార్మికుల కార్యక్రమము 1-10 టి ఆసీమ 1-30 ఎస్ ఎల్. ఎస్. శాస్త్రి వయోలిన్ 1-59 వాతావరణ సూచన 2-10 ప్రసార సమాప్తి

ప్రసారము 3

సా: 6-30 చందామామ్సేన్: సారంగి 6-55 సుర సంప్రదాయం 7-05 హిందీ పాఠం 8-15 హిందీ పాఠం (హైదరాబాద్, కడపటి మార్కెట్ ధరలు) 8-25 ప్రసార విశేషాలు 8-30 బాలవిహార్ 8-55 నేడ్యసమాచారం 7-00 అనగ అనగ కథానిక 7-15 జిల్లావారికి 7-45 టి ఆసీమ 8-00 అభిజ్ఞుల అభిప్రాయం 8-15 లలిత సంగీతం 8-30 సామాజిక ఉన్నతికి కుటుంబ నియంత్రణ ఎంతవరకు తోడ్పడగలదు? సంభాషణ 8-45 జానపద గేయాలు 9-15 కర్ణాటక సంగీతం 9-30 రసమంజరి (విజయవాడ నుండి రిలే) 10-00 కర్ణాటక సంగీతం 10-30 వాతావరణసూచన ప్రసారసమాప్తి

హైదరాబాద్-బి

ప్రసారము 1

ఉ: 6-30 వందేమాతరం. 6-40 ఈశ్వరఅల్లా తేరేనామ్ యువవాణి 7-02 కార్యక్రమావళి 7-05 లలిత సంగీతం 7-20 పనంగం (ఉర్దూ) 7-30 సిల్మిగానే 7-50 యూనివర్సిటీకి తల్సారేలియే 8-10 చిత్రసీమ 8 20 పాశ్చాత్యసంగీతం 9-00 వందేమాతరం సారంగి 9-30 ప్రసార సమాప్తి

ప్రసారము 2

మ: 1-45 శివకుమార్ శర్మ: సంతూర్ 2-00 సిల్మిగానే 2-20 సిల్మిగానే 2-30 ఉత్సవం ప్రాథమిక పాఠశాలకు (ఉర్దూ) 2-50 సుగమసంగీత్ 3-02 ప్రసార సమాప్తి

ప్రసారము 3

సా: యువవాణి 6-30 కర్ణాటక సంగీతం 5-45 చిత్రసీమ 6-10 వివిధ కార్యక్రమావళి 6-40 సిల్మిగానే 7-02 కార్యక్రమావళి 7-05 హిందూస్థానీసంగీతం 7-20 భారత దర్శిని 7-50 వాతావరణ 8-02 కార్యక్రమావళి 8-05 రాష్ట్రీయ గీత్ 8-15 రేడియో వార్తాప్రసారం 8-25 శివకుమార్ శర్మ. సంతూర్ 8-35 పార్టమెంటులో నేడు 9-00 నైరంగ్ 9-30 వందేమాతరం సారంగి 9-45 నైరంగ్ (ఉర్దూలో కార్యక్రమం) 10-30 ప్రసార సమాప్తి

అమెరికా, రష్యా మైత్రి దృష్ట్యా ఈజిప్టు విధానం

సమగ్ర పరిశీలనకై సాదత్ సూచన

కైరో జూలై 17 (ఎ పి)

అమెరికా-రష్యా మధ్య సన్నిహిత కుదిరిన దృష్ట్యా రానున్న 25 సంవత్సరాలకాలంలో ఈజిప్టు అనుసరించవలసిన విధానంగురించి దేశవ్యాప్తంగా చర్చ జరగాలని అధ్యక్షుడు అన్వర్ సాదత్ అన్నారు

అధికార పక్షమైన అరబ్ సోషలిస్టు యూనియన్ కేంద్ర కమిటి సమావేశంలో నిన్న ప్రసంగిస్తూ ఆయన పైవిధంగా నూరించారని మధ్య పాచ్చ వార్తాసంస్థ తెలుపుతున్నది.

అరబ్ సోషలిస్టు యూనియన్ శాసన సంస్థలోను, పార్లమెంటులోను ఈ చర్చ జరగాలని శ్రీ సాదత్ అన్నారు.

తన సూచనను వివరిస్తూ అమెరికా రష్యాల సన్నిహిత కనీసం 20 లేక 30 సంవత్సరాలు కొనసాగుతుందని తెలిపి పక్షపించిన విషయాన్ని ఆయనఉదహరించారు

సోవియట్ యూనియన్ తమ వెనకటి గత శనివారంనాడు మాస్కో నుండి తిరిగి వచ్చిన సాదత్ సలహాదారుకు తెలిపిందనీ అమెరికా వైఖరి వచ్చేవారం పార్టమెంటు కానున్న సమితి చర్చలలో వ్యక్తం కాగలదని ఆయన అన్నారు

లిబియా-ఈజిప్టు విలీనానికి అంగీకారయోగ్యమైన సూత్రానికై అన్వేషణ సాగుతున్నదని ఆయన తెలిపారు

గతనెలలో లిబియా అధ్యక్షుడు కర్నల్ ఈజిప్టులో 17 రోజులు గడిపిన సందర్భంలో మూడు పత్రాలపై చర్చ జరిగినదని ఆయన అన్నారు

ఈ మూడు పత్రాలపైన గురించి నిర్ణయానికి రావలసిన ఆయన అన్నారు

ఈ మూడింటిలోను ఉత్తమమైన దానికి అంగీకరించవలసిన ఆయన అన్నారు ఆ పత్రాలపైన వివరాలేమిటో ఆయన పేర్కొనలేదు

కాలేజీటీచర్ల సమ్మె విరమణకు మరోసారి ప్రభుత్వ విజ్ఞప్తి

హైదరాబాద్ జూలై 17 (యు ఎన్ ఐ)

సమ్మెను విరమించి పరీక్షల నిర్వహణలో తోడ్పడవలసిందని ఆంధ్ర ప్రాంతంలోని అనుబంధ కళాశాలల టీచర్లకు ప్రభుత్వ మరోసారి విజ్ఞప్తి చేసింది

టీచర్ల ప్రతినిధులు, ప్రయివేటు కాలేజీల మేనేజ్‌మెంట్ ప్రతినిధులు ప్రభుత్వ ప్రతినిధులతో రౌండ్‌టేబుల్ సమావేశం జరిపి, టీచర్ల న్యాయమైన కోర్కెలపరిష్కారానికి మార్గాన్ని రూపొందించుకొనవచ్చునని రూపొందించిన పత్రికా ప్రకటనలో ప్రభుత్వం సూచన ప్రాయంగా తెలిపింది

పరీక్షల బాయ్‌కాట్‌కు లయోల కాలేజీ విద్యార్థుల నిర్ణయం

విజయవాడ: పరీక్షలకు మరింత వ్యవధి కావాలని అ వ్యవధి ఇవ్వకుండా ఈనెల 23వతేదీనుండి ప్రారంభిస్తే పరీక్షలు బాయ్‌కాట్ చేయాలని ఆంధ్రలయోలాకాలేజీలోని ఆరుగు సంవత్సర విద్యార్థులు నేడు నిర్ణయించారు

టీచర్ల సమ్మెతో తాము ఈ నిర్ణయానికి ఎట్టిపరిస్థితిలోనూ రాలేదని కాలేజి విద్యార్థిసంఘ అధ్యక్షుడు టి వి ఎస్ ప్రసాద్ తెలిపారు

గెరిల్లాలు నిర్బంధించిన సంఘటనపై కెనడా సైనికుల వివరణ

సైగాన్ జూలై 17 (యు పి ఐ)

తమను గూఢచారులుగా భావించి, కమ్యూనిస్టులు తుపాకులు చూపించి నిర్బంధించారని విడుదల చేసిన ఇద్దరు కెనడియన్ సైనికులు తెప్పారు.

సైగాన్‌కు తూర్పున విశాలమైన ప్రాంతంలో గత నెల 28వ తేదిన, అంతర్జాతీయ కంట్రోల్ కమిషన్‌కు చెందిన ఈ ఇద్దరు కెనడా సైనికులను విడుదల పక్షపాత్రం నిర్బంధించింది అప్పటినుండి వారిద్దరు నిర్బంధంలో గడిపారు. వీరిపేరు కెప్టెన్ ఇయాన్ పాటిన్ (31), కెప్టెన్ పెటర్ థామస్ (28)

సైగాన్‌కు తూర్పు దిక్కుగా 68 కిలోమీటర్ల దూరంలో తాము కారులో వెడుతుండగా, కమ్యూనిస్టు గెరిలాలు, దళ్ళుదుతోటల కార్మికులతో మాట్లాడుతూ కనిపించారనీ, తాము దగ్గరకువెళ్లి ఫలానా అని చెప్పకోగానే గెరిల్లాలలో ఒకరు తన తుపాకిని పిస్టల్ తీసి విచ్చలవిడిగా పాటిన్ పత్రికా విలేకరులకు చెప్పారు

నిర్మాణ కార్యక్రమాల్లో ఐదు వందల మంది యువకులకు శిక్షణ

యువజన సేవాశాఖ డైరెక్టర్ ప్రకటన

రాజమండ్రి, జూలై, 17 (పి.టి.ఐ)

ఐదువందల మంది యువకులకు హరిజన నోద్ధరణ, మురికి వాడల పారిశుద్ధ్యం మొదలగు నిర్మాణ కార్యక్రమాలలో శిక్షణ నిస్తున్నట్టు యువజన సేవాశాఖ డైరెక్టర్ శ్రీ ఆర్ పార్థసారథి చెప్పారు

శిక్షణ సంస్థను నెలకొల్పడానికి ఒక భవనాన్ని నిర్మించనున్నట్టు శ్రీ పార్థసారథి ఇక్కడ ఐక్య యువజన సభలో చెప్పారు

భారత అధికారుల బృందంలో కేవల్ సింగ్ కూడాఉంటారని వెల్లడి

న్యూఢిల్లీ జూలై 17 (యు ఎన్ ఐ)

భారత పాకిస్థాన్ల మధ్య ఇస్లామాబాద్‌లో ఈ నెల 24 న జరిగే అధికారుల స్థాయి చర్చలలో భారత ప్రతినిధివర్గానికి పదాని ప్రత్యేకదూతపి.ఎన్ హక్సర్ నాయకత్వం వహిస్తారు. విదేశాంగశాఖ కార్యదర్శి కేవల్‌సింగ్ హక్సర్‌వెంట ఇస్లామాబాద్‌కు వెళ్ళుతారు పాకిస్థాన్‌లో భారత హైకమిషనర్‌గా కేవల్‌సింగ్ పనిచేసినందున అదేశ రాజకీయ వ్యవహారాలు కేవల్‌సింగ్‌కు బాగుగా తెలుసు.

ఇస్లామాబాద్ చర్చలు మూడు రోజులు జరుగుతాయి

సోషలిస్టుదేశాలలో ధరలు తగ్గుముఖం పట్టినకాలంలో పశ్చిమరాజ్యాల్లో పెరుగుదల

న్యూయార్క్, జూలై 17 (యు ఎన్ ఐ)

1968-1971 సంవత్సరాల మధ్య కాలంలో సోషలిస్టు దేశాలన్నిటిలో ధరలు స్థిరంగా ఉండిపోయినవని 1972 సంవత్సరానికి ఐక్యరాజ్యసమితి ప్రచురించిన సమాచార గ్రంథం పేర్కొంటున్నది కొన్ని సోషలిస్టు దేశాలలో 1971 నాటి ధరలు ఎనిమిదేళ్ళ క్రితం కన్నా తక్కువగా ఉన్నాయి.

తూర్పు జర్మనీలో 1971లో ధరలు 1963 నాటి స్థాయికన్నా ఒకశాతం తక్కువగా ఉన్నాయి అదే కాలంలో సోవియట్ యూనియన్‌లో ధరలు 2 శాతం తగ్గినవి ఆ కాలంలోనే పశ్చిమ పారిశ్రామిక దేశాలలో ధరలు సగానికి పెగా పెరిగినవని తూర్పుజర్మనీ వార్తాసంస్థ పేర్కొంటున్నది.

ఈ ఎనిమిదేళ్ళ కాలంలో ధరలు బిటన్‌లో 48 శాతం, అమెరికాలో 32 శాతం, పశ్చిమ జర్మనీలో 27 శాతం పెరిగినవి

డెన్మార్క్‌లో 54 శాతం, జపాన్‌లో 53 శాతం మేరకు ధరలు పెరిగినట్టు సమితి సమాచార గ్రంథం పేర్కొంటున్నది.

'ప్రభుత్వంపై అభిశంసనకు సంకల్పం'

లోక్‌సభలో వాయిదా తీర్మానం ప్రవేశపెడుతున్నట్టు బెనర్జీ ప్రకటన

కాన్పూర్, జూలై 17 (యు ఎన్ ఐ)

జీవితావసర వస్తువుల ధరల పెరుగుదలను అరికట్టడంలో విఫలమైనందుకు ప్రభుత్వాన్ని అభిశంసిస్తూ మితవాద కమ్యూనిస్టుపార్టీ లోక్‌సభలో వాయిదా తీర్మానం ప్రవేశపెట్టనున్నట్టు శ్రీ ఎస్ ఎమ్ బెనర్జీ నిన్న ఇక్కడ తెప్పారు

పార్లమెంటులోను బయటాకూడా ఎన్ని హామీలు ఇచ్చినప్పటికీ, అవరణలో ధరల పెరుగుదలను అరికట్టడంలో కాని అక్రమ నిల్వదారులపైన, బ్లాక్ మార్కెట్‌దారులపై చర్యగైకొనడంలోనేమీ పరాని ఇందిరాగాంధీ, ఆమె ప్రభుత్వమూకూడా విఫలమైనారని యు ఎస్ ఐ విలేకరితోమాట్లాడుతూ ఆయన తెప్పారు

ఎంతోమంది ప్రముఖుల పాలనస్థానికి చారిత్రికమైన విమాన ప్రమాదాలను నివారించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందనీ ఈ సమస్యనుకూడా లోక్‌సభలో తాను ప్రస్తావిస్తున్నామనీ ఆయన తెప్పారు

ఆహారధాన్యాల సేకరణలో ప్రభుత్వ వైఫల్యాన్ని గురించికూడా ప్రస్తావించతలచినట్లు ఆయన తెప్పారు

ఆహారధాన్యం లోటు వ్యాపారస్వీకరణ ఆశయాన్ని ధాన్యాల సేకరణ కార్యక్రమాన్ని భగ్నంచేయడానికి "అక్రమ నిల్వదారులు అధికారులు, కాంట్రాక్టర్ నాయకులు కుట్ర" పన్నినారని శ్రీ బెనర్జీ ఆరోపించారు

ఆ సమస్యలపై పార్లమెంటు ఉభయ సభలలోనూ సమగ్ర చర్చకు కమ్యూనిస్టు పక్షం పట్టుపడుతుందని ఆయన తెప్పారు.

మరి 4 రోజులలో వర్షాలు రాకపోతే యు.పి.లో కాటకం

అల్లాబాద్ జూలై 17 (యుఎన్ఐ)

పరే మూడు నాలుగు రోజులలో వర్షాలు కురవకపోతే అల్లాబాద్ జిల్లాలో విస్తృత పాంతాలు తీవ్రమైన కాటక పరిస్థితులకు గురి అవుతాయని జిల్లా మేజిస్ట్రేట్ ప్రకటించారు

అదావృష్టి పరిస్థితి ఏర్పడితే గిరాకీ పనిచేసిన దర్యాప్తు నిర్ధారణకై వివిధ ప్రాంతాలలో పర్యటించవలసిందని అధికారులను ఆదేశించినట్లు ఆయన తెలిపారు

దక్షిణ వియత్నామ్‌లో 2 లక్షల మంది రాజకీయ ఖైదీల చిత్రహింసలు

పారిస్ జూలై 17 యు ఎన్ ఐ

దక్షిణ వియత్నామ్ కారాగారాలలో 2 లక్షల మంది రాజకీయ ఖైదీలు ధారుణ హింసకు గురికావడమేకాక, వారి పాలకు సెలిం మాప్పు ఏర్పడినదని ఇదివరలో కొంతకాలం డిటెన్యూలుగా ఉండి విడుదలైన వారి ప్రతినిధివర్గం సభ్యులు ఇక్కడ పకటించారు.

థియూ ప్రభుత్వం పారిస్ ఒప్పందాలను అదేపనిగా ఉల్లంఘిస్తూ ఇంకా జైళ్ళలో ఉన్న వారిని హత్యచేయడానికి ఒకపథకం వేసుకొని వ్యవహరిస్తున్నదని ఆ ప్రతినిధి వర్గ సభ్యులు వివరించారు వియత్నామ్‌లో అత్యాచారాలపై దర్యాప్తునకు తూర్పుజర్మనీ ఏర్పాటుచేసిన కమిషన్‌కు ఆ ప్రతినిధి వర్గం పై సమాచారం తెలిపింది

జైళ్ళలో ఖైదీలను తరచుగా ఒక జైలు నుండి మరో జైలుకు మారుస్తూ ఖైదీల అసలు సంఖ్య తెలుసుకోడానికి వీలు లేకుండా చేస్తున్నారని వారు పేర్కొన్నారు

ఈ ప్రతినిధివర్గ సభ్యులలో పూర్వం జైళ్ళలో చిత్రహింసలనుభవించిన ఒక బౌద్ధ సన్యాసి 27 సంవత్సరాల యువతి కూడా ఉన్నారు. పారిస్ ఒప్పందాలు తుదిరూపు దాల్చినా, దక్షిణ వియత్నామ్ ప్రభుత్వం ఇంత వరకు 607 మంది ఖైదీలను మాత్రమే విడుదల చేసిందని వారు పేర్కొన్నారు

రామకథపై గ్రంథాలు గల ప్రత్యేక లైబ్రరీ స్థాపనకు నిర్ణయం

హైదరాబాద్ జూలై 17 (పి టి ఐ)

అన్ని భాషలలోను "రామకథ"పై గురించిన పరిశోధనకు ఉపకరించే గ్రంథాలతో ఉస్మానియా యూనివర్సిటీ ఆవరణలో ఒక పెద్ద గ్రంథాలయాన్ని నెలకొల్పనున్నారు. దీనికి ఐదు లక్షల రూపాయలు వ్యయమవుతాయి

ఉస్మానియా యూనివర్సిటి హిందీ విభాగం రజతోత్సవ కమిటీ ఈ గ్రంథాలయాన్ని నెలకొల్పుతున్నది

గ్రంథాలయ భవన నిర్మాణానికై ఉస్మానియా విశ్వవిద్యాలయాల ఆవరణలో స్థలం కేటాయించాలని విశ్వవిద్యాలయ అధికారులను కోరాలని ఈ కమిటి అమాంది నిర్ణయించింది యూనివర్సిటి హిందీ విభాగం అధిపతి డాక్టర్ ఆర్ కె పాండే ఈ కమిటికి అధ్యక్షులు

ఈ గ్రంథాలయానికి రామ చరిత మానస్ కర్తలు తులసీదాసు పేరుతో తులసీ భవన్ అని నామకరణం చేయాలని నిర్ణయించారు.

హత్య కేసులో ముగ్గురికి జన్మఖైదు

అంధ్రభూమి విలేకరి

అనంతపురం, జూలై, 17

గుత్తి సమీపాన గల ధర్మపురి గ్రామంలో రెండు సంవత్సరాల క్రితం బాలకృష్ణ అనేవ్యక్తి హత్యచేసిన వేరంపల్లి బందయ్య వెంకటేశ్వర్లు, రంగన్న అనే వ్యక్తులకు అనంతపురం అడ్మినిస్ట్రేటివ్ సెషన్స్ జడ్జి యావజ్జీవ కారాగార శిక్ష విధించారు.

అజ్ఞాత వాసంలో ఉన్న సమయంలోనే ఈ నిందితులను అరెస్టు చేసారు. కోర్టులో తమ పై గల నేరారోపణలను వీరు ఖండించారు బూర్జువా న్యాయ స్థానాలపై తమకు విశ్వాసంలేదని వారు పకటించారు

వారిని రాజమండ్రి సెంట్రల్ జైలుకు పంపించినట్లు తెలుస్తున్నది.

కేంద్రమంత్రి డి. కె. బరువా మాస్కోపయనం

న్యూఢిల్లీ జూలై 17 (యు ఎన్ ఐ.)

మధుర రమణీయ కర్మాగారానికి అవసరమైన కొన్ని యంత్ర సామగ్రులకొరకై సోవియట్ అధికారులతో చర్చలు జరిపే నిమిత్తం పెట్రోలియం, రసాయనిక పరిశ్రమలశాఖ మంత్రి శ్రీ డి కె బరువా నేడిక్కడినుండి మాస్కోకు బయలుదేరి వెళ్ళారు

ఉభయ తాలు దిగుమతికి రష్యాతో ఒప్పందంపై అయన సంతకాలు చేసారు మాస్కోలో ఆయన మూడు రోజులపాటు ఉంటారు

ఢిల్లీలోని పిండిమిల్లులో అగ్నిప్రమాదం

న్యూఢిల్లీ జూలై 17 (యు ఎన్ ఐ)

పశ్చిమ ఢిల్లీలో నిన్న ఉదయం ఒక పిండిమిల్లులో జరిగిన అగ్నిప్రమాదంలో లక్షరూపాయలవిలువచేసే అపారనష్టమైనది ఆ ఫ్యాక్టరీ భవనంలో ఏర్పడిన షార్ట్ సర్క్యూట్ వల్ల ఈ ప్రమాదం జరిగినది. దీనిలో ఎవరూమరణించినట్టు లేక గాయపడినట్టు వర్తమానం అందలేదు.

28వ సంయుక్త వారం

సాగర్

హైదరాబాద్

రోజూ 3 ఆటలు 11-00 6-00, 9-30

శారద-సరూర్‌నగర్

రోజూ 2 ఆటలు 6-30, 9-45

నేడే చూడండి



రీగల్-శ్రీనగర్‌కాలనీ

రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30

సుధ-గాలిపంద

నేడు రేపు

ఉ: 11-15 గంటలకు

ఇల్లరికం

సర్టిఫికెట్ (పిల్లలు) (తెలుగు)

తా: నాగేశ్వరరావు, జమున, గుమ్మడి, రేలంగి

ఎయిర్‌కూలర్ సౌకర్యం కలదు

స్త్రీలకు పరిమిత ప్రత్యేక సౌకర్యం కలదు

60 పైసలు

సుధ

నేడు మరియు రేపు

ఉ: 11-15 గంటలకు

ప్రతిజ్ఞాపాలన

తా: కాంతారావు రాజశ్రీ, రాజనాల

పద్మనాభం

తదుపరి మహ్మద్‌బిన్ తుగ్లక్

20-7-73 నుంచి తిరిగి ప్రారంభం

అజంతా-సికింద్రాబాద్

తిరుపతిపిక్చర్స్ వారి "పరిచయ్" (ఈస్టుమన్‌కలర్)

జితేంద్ర, జయభాదురి, ప్రాణ్

రచన, దర్శకత్వం: గుల్జార్ సంగీతం: ఆర్. డి. బర్మన్

రోజూ 2 ఆటలు: 6-30, 9-30,

విజయవంతమైన 16వ సంయుక్త వారం

నన్ను మీయింటికి ఒకపనిమనిషిగా తీసుకువెళ్లు ప్రసాద్!

కమల్-హైదరాబాద్

రోజూ 2 ఆటలు: 6-15 9-30

శ్రీనివాస-పిర్యాలగూడ కమల్-జహీరాబాద్ అశోక్-మహబూబ్‌నగర్

శాంతిమహల్-తాండూరు అశోక్-గోదావరిఖని

విజయవంతమైన 23వ సంయుక్త వారం

ప్రభాత్-హైదరాబాద్ అంజలి-సికింద్రాబాద్

రోజూ: 3-00, 6-15, 9-30 రోజూ: 3-30, 6-00 9-30

శ్రీనివాస్-వరంగల్ మోతిమహల్-సంగారెడ్డి

అన్ని థియేటర్లలో అడ్వాన్స్ బుకింగ్
ఉ॥ 11-30 నుండి 1-00 గంటల, సా॥4-00నుండి 6-00గంటలవరకు
20-7-73 శుక్రవారం మధ్యాహ్నం
12-30 గంటలకు విడుదల

తొలి ఎంటర్ ప్రైసెస్ సమర్పించు

'నఫ్రత్'
(తుషుమన్ కలర్)

నిర్మాత: కాశ్‌టోప్రా దర్శకుడు: శ్యామ్‌లాల్
సంగీతం ఆర్. డి. బర్మన్

శశికపూర్, యోగితాబాలి విందు, అమ్జద్‌ఖాన్, పర్వీన్, మదన్‌పురి.
ప్రేమ్‌నాథ్ ప్రేమ్‌టోప్రా

20వ తేదీ శుక్రవారంనుండి 22వ తేదీ ఆదివారంవరకు రోజు 4 ఆటలు
12-30, 3-30, 6-30, 9-30

అశోక్ సైక్లోన్ ఆశా
ఎయిర్‌కండిషన్డు ఎయిర్‌కూలర్ ఎయిర్‌కూలు

మీరా సంగం నటరాజ్
ఎయిర్‌కూల్డు ఎయిర్‌కండిషన్డ్ ఎయిర్‌కండిషన్డు

20 శుక్రవారంనుండి 22 ఆదివారంవరకు
రోజు 3 ఆటలు 12-30 6-30 9-30
ఇండి ఎంటర్ ప్రైసెస్ రిలీజ్

నేడే చూడండి నేడే చూడండి

ఒక అల్లరి పిల్ల
మహాయోగినిగా ఎలామారింది?
చూడండి! ఒక పుణ్యమూర్తి
గాథ!

దీపక్ అలంకార్
2-30, 6-00, 9-30 11-00, 6-00, 9-30
దుర్గ-వరంగల్

నేడే చూడండి నేడే చూడండి

పుట్టినిల్లు మెట్టినిల్లు

వెంకటేశ్వర మీరా
ఎయిర్‌కండిషన్డు, హైదరాబాద్ ఎయిర్‌కూల్డు, వరంగల్
రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30.

చిత్రాణి అప్సర
సికింద్రాబాద్ లాల్‌దర్వాజ
రోజూ 3 ఆటలు 3-00, 6-30, 9-45 రోజూ 3 ఆటలు 11-00, 6-00, 9-30

శ్యామ రాఘవ పిక్చర్‌ప్యాలెస్ హనుమాన్ భారత్
కరీంనగర్ ఖమ్మం నిజామాబాద్ మహబూబ్‌నగర్ కరీంనగర్
—అలీడ్ సినిమా రిలీజ్

ఢాకాకు యుద్ధఖైదీల బదలీ చేయకపోవడమే భారత విధ్యుక్త ధర్మమట

ప్రపంచ కోర్టు రూలింగ్‌పై పాకిస్తాన్ విదేశాంగశాఖ ప్రతినిధి వక్రభాష్యం

న్యూఢిల్లీ జూలై 17 పి.టి.ఐ

యుద్ధనేరాలపై విచారణకోసం పాకిస్తానీ యుద్ధఖైదీలను బంగ్లాదేశ్‌కు అప్పగించరాదన్న కేసు కోర్టు పరిశీలనలో ఉన్నందున యుద్ధఖైదీలను బదలీ చేయకుండా ఉండడమనేది విధ్యుక్తధర్మం భారతదేశంపై గలదని పాకిస్తాన్ విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు నిన్న చెప్పారు

పాకిస్తానీ యుద్ధ ఖైదీలను బంగ్లాదేశ్‌కు బదలీ చేయకుండా భారతదేశాన్ని నిరోధించాలన్న పాకిస్తాన్ అభ్యర్థనను తోసిపుచ్చుతూ ప్రపంచకోర్టు వెలువరించిన రూలింగ్‌కు అన్యాయం చేయటం ఆ ప్రతినిధి పేర్కొనగా అన్యాయానికి పాకిస్తాన్ రేడియో ప్రకటించినది.

పై తీర్పు పరిశీలనలో ఉన్న కేసుకు కొద్ది రోజులలో జరుగబోతున్న భారత-పాకిస్తాన్ చర్చలు ఫలప్రదం కావడానికి 'అనుకూలమైన వాతావరణం' భారతదేశం గుర్తించలేదన్న అభిప్రాయాన్ని ఆ ప్రతినిధి వెలిబుచ్చినట్టు రేడియో ప్రకటన తెలిపినది.

పాకిస్తానీ యుద్ధఖైదీల విచారణకోసం బంగ్లాదేశ్ పార్లమెంటు ఆమోదించిన శాసనంవల్ల పాకిస్తాన్ ప్రభుత్వం తీవ్రంగా ఆందోళన చెందుతున్నదని కూడా ఆ ప్రతినిధి పేర్కొన్నారు ఆ శాసన నిర్మాణం పూర్తిఖర్చును రెచ్చగొట్టడంలో మరో అడుగు ముందుకు వెయ్యడం వంటిదనీ, ఈ విషయంలో బంగ్లాదేశ్ ప్రభుత్వానికి తన్న చెప్పాలని పాకిస్తాన్ మిత్రదేశాలను కోరుతున్నదని ఆ ప్రతినిధి చెప్పారు

ప్రపంచకోర్టు భారత న్యాయమూర్తి అభిప్రాయం

హేగ్:-యుద్ధనేరాలపై విచారణకోసం పాకిస్తానీ యుద్ధఖైదీలను బంగ్లాదేశ్‌కు అప్పగించడం నిరోధించాలన్న పాకిస్తాన్ అభ్యర్థనను పరిశీలించడానికి తనకే అధికారమేకోర్టుకు లేదనీ,అట్టి పరిస్థితిలో దరఖాస్తు విచారణకు కాలపరిమితులను నిర్ణయించడం విచారకరమైనవిషయమని ప్రపంచకోర్టు న్యాయమూర్తి శ్రీ నాగేంద్రసింగ్ ప్రత్యేకంగా తన అభిప్రాయం వెలిబుచ్చారు శ్రీ నాగేంద్రసింగ్ భారతీయుడు. పాకిస్తాన్ అభ్యర్థనకు తోసిపుచ్చిన మెజారిటీ రూలింగ్‌కు అనుకూలంగా ఆయన వోటు వేశారు

పాకిస్తాన్ దరఖాస్తుపై విచారణ కొనసాగించడానికి న్యాయశాస్త్ర రీత్యా కోర్టుకు అధికారం లేదు కాబట్టి, ఆ దరఖాస్తుపై మరే తర్కాలు గెలవడానికి ప్రపంచకోర్టు నిరాకరించి ఉండవలసినదని శ్రీ నాగేంద్రసింగ్ చెప్పారు

పాకిస్తాన్ అభ్యర్థనపై ప్రపంచ కోర్టుకు మొదటి నుండి పరిజ్ఞాన అవగాహన లేదని పిస్తున్నదనీ. అసలు అటి దరఖాస్తును పరిశీలనకు చేపట్టడానికి కోర్టుకు ప్రాథమిక అధికారమేలేదని శ్రీ నాగేంద్రసింగ్ వివరించారు

మరో న్యాయమూర్తి వైఖరి

ప్రపంచ కోర్టు న్యాయమూర్తులలో స్వీడన్ జాతీయుడైన స్టూపెట్టన్ కూడా విభిన్నాభిప్రాయం ప్రకటించారు భారత పాకిస్తాన్ ప్రభుత్వాలు అవలంబించిన వైఖరిని బట్టి, ప్రపంచ కోర్టు కూడా ఎవరెవరి మధ్యవర్తి కోర్కెను చేసుకున్నట్టయితే ఇరుదేశాలమధ్య విభేదాల పరిష్కారానికి మరింత దోహదకరంగా ఉండేదన్న అభిప్రాయం తనకు కలిగిందని ఆయన చెప్పారు

పాకిస్తాన్ అభ్యర్థనను పరిశీలనకు చేపట్టే అధికారం కలదా లేదా అనే అంశాన్ని కోర్టు ప్రప్రథమంగా నిర్ధారణ చేసుకోవాలి కాబట్టి, కోర్టు ప్రకటించిన రూలింగ్‌తో ఆయన ఏకీభవించలేదు కోర్టు అధికారాన్ని భారతదేశం సవాలు చేయడం వల్ల ఆ అంశాన్ని మరింత జటిలంగా నిర్ధారణ చేసుకోవడం అవసరమని ఆయన అన్నారు

కేసువల్లనే భారత-పాక్ చర్చలు సాధ్యమైనవట

హేగ్- పాకిస్తాన్ గనుక ప్రపంచ కోర్టులో కేసు దాఖలు చేయకున్నట్లయితే, యుద్ధఖైదీల సమస్యపై భారత పాకిస్తాన్‌ల మధ్య చర్చలు అసలు జరిగేవే కాదని పాకిస్తాన్ అధికార ప్రతినిధి ఒకరు గత రాత్రి ఇక్కడ విలేకరులతో చెప్పారు

నవంబర్ 24వ తేదీన ఇస్లామాబాద్‌లో జరగబోయే చర్చలు కొన్ని నెలల వరకు కొనసాగుతాయని పాకిస్తాన్ అటార్నీ జనరల్ యాహ్యా బఖ్తియార్ చెప్పారు

మూడేళ్లు జరగవలసిన వారి సంఖ్యను నిర్ణయించుకోవడం చర్చల ముఖ్యోద్దేశాలలో ఒకటని ఆయన పేర్కొన్నారు

బంగ్లాదేశ్ ప్రభుత్వం కోరినట్టు పాకిస్తాని యుద్ధఖైదీలను భారతదేశం బదలీ చేయనందుకు పాకిస్తాన్ సంతసిస్తున్నదని ఆయన అన్నారు

న్యాయవ్యవహారాల సంఘ సిఫార్సుల అమలుకు విభాగం

న్యూఢిల్లీ జూలై 17

న్యాయవ్యవహారాల సంఘం నివేదికలలో చెయ్యబడే సిఫార్సులు శీఘ్రంగా అమలు జరిగేలా చూచేందుకుగానూ న్యాయకమైన వ్యవహారాల మంత్రిత్వశాఖలో ప్రత్యేక విభాగం ఒకదాన్ని ఏర్పాటు చేశారు. కేంద్ర న్యాయ, కంపెనీ వ్యవహారాలశాఖ మంత్రి శ్రీ హెచ్ ఆర్ గోఖలే ఈ సంఘం వివిధ నివేదికలలో చేసిన సిఫార్సులు ఎంతవరకు అమలుజరిగాయో సమీక్షించిన మీదట ప్రభుత్వం ఈ ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చెయ్యాలని నిర్ణయించింది.

పునర్వ్యవస్థీకరించబడిన న్యాయ వ్యవహారాల సంఘం ఇంతవరకు సమర్పించిన 10నివేదికలలో న్యాయశాఖకుసంబంధించిన మూడు నివేదికల తాలూకు సిఫార్సులు నివిధ దశలలో అమలు జరుగుతున్నాయి ఇతర శాఖలకు సంబంధించిన ఎడు నివేదికలలో చెయ్యబడిన సిఫార్సులపై తర్కతీసుకోవలసివున్నది.

ఇప్పుడు ఏర్పాటయిన ఈ ప్రత్యేక విభాగం న్యాయ వ్యవహారాల సంఘం నివేదికలను వెనువెంటనే పరిశీలించి ఆనివేదికలలోని సిఫార్సులు ఎటువంటి ఆలస్యం లేకుండా అమలు జరిగేలా చూస్తుంది

'హరిజనులకు భూమి కేటాయిస్తే చౌకగా బియ్యం సరఫరా

హరిజన కాంగ్రెస్ ప్రకటన

హైదరాబాద్ జూలై 17 యు.ఎన్ ఐ)

వృథాగా పడిఉన్న భూములను పేద హరిజన వ్యవసాయదారులకు తుటుంబానికి నాలుగు ఎకరాలచొప్పున కేటాయించిన పక్షంలో భూపాయికి రెండుకిలోల బియ్యం సరఫరాచేయడానికి హరిజనులు సిద్ధంగా ఉన్నారని ఆంధ్రప్రదేశ్ హరిజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వానికి సూచించింది.

ఒక వంక వేలాది ఎకరాల భూములు వృథాగా పడిఉన్నదనీ, మరోవంక అనేక మంది హరిజనులు భూములులేక, ఖాళీగా ఉంటున్నారని హరిజన కాంగ్రెస్‌రాష్ట్ర గవర్నర్‌కు సమర్పించిన మెమొరాండంలో పేర్కొన్నారు.

ఈ భూములనుగనుక హరిజన వ్యవసాయదారులకు కేటాయిస్తే వారు అందులో వరి జొన్న, గోధుమసాగు చేస్తారనీ, బియ్యాన్ని ప్రభుత్వానికి అమ్ముతారని హరిజన కాంగ్రెస్ తెలిపింది.

కాశ్మీర్, హిమాచల్ ప్రదేశ్ సరిహద్దులో స్వల్పంగా భూప్రకంపన

పూనా, జూలై 17 (పి. టి. ఐ)

పూనాకు 1629 కిలో మీటర్ల దూరంలో కాశ్మీర్ హిమాచల్ ప్రదేశ్ సరిహద్దు కేంద్రంగా 14 వ తేదీ రాత్రి పన్నెండు గంటల 33 నిముషాలకు స్వల్పంగా భూమి కంపించినట్టుఇక్కడి భూకంపాల పరిశోధనా కేంద్రం రికార్డు చేసింది

పూనాకు 2868 కిలో మీటర్ల దూరంలో జెనాలోని క్యాన్‌కాన్ రాష్ట్రంలో 14 వ తేదీ రాత్రి 10-26 గంటలకు ఒక మోస్తరుగా భూమి కంపించినట్టు ఇక్కడి భూకంపాల పరిశోధనా కేంద్రం రికార్డు చేసినది.

కేంద్రం రాష్ట్రాలమధ్య సమాన హోదాకై అశోక్ మెహతా సూచన

మద్రాసు, జూలై 17 యు ఎన్ ఐ

కేంద్రం తన అధికారాలను తగ్గించుకోవడానికి ఎంతో అవకాశం ఉన్నదని. కేంద్రం రాష్ట్రాలకు సమానహోదా ఇవ్వాలని ప్రతిపక్ష కాంగ్రెస్ నాయకుడు శ్రీ అశోక్ మెహతా నిన్న ఇక్కడ అన్నారు

కేంద్రం ప్రస్తుతం వ్యవహరిస్తున్న దానిని బట్టి ముఖ్యమంత్రుల పరిస్థితి ఆఫీసులోని పనివాళ్లలాగా ఉన్నదని ఆయన అన్నారు

ఇది రాష్ట్రాలలో రాజకీయ నాయకుల వ్యక్తిత్వాలు దెబ్బతినడానికి దారితీసిందని ఆయన అన్నారు ఈ పద్ధతికి స్వస్తిచెప్పాలని ఆయన అన్నారు

కేంద్రం రాష్ట్రంతో వ్యవహరించే తీరుకు, తన సమానమైనవారితో వ్యవహరిస్తున్నట్టుగా ఉండాలని ఆయన సూచించారు

దేశాన్ని ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై ప్రధాని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో తరచు సంప్రదించాలని ఆయన అన్నారు.

రాష్ట్రాలకు ఎక్కువ స్వయంపాలనాధికారం కావాలన్న డి ఎం. కె. అభిప్రాయంతో ఏకీభవిస్తున్నారా అని విలేకరులు ప్రశ్నించగా తాను చెప్పుతున్నది హెచ్చు అధికారాలు ఇవ్వాలని కాదని కేంద్రం వ్యవహరించే తీరుమారాలని ఆయన అన్నారు.

విద్యావంటి విషయాలలో రాష్ట్రంతో పాటు కేంద్ర లోకూడా మంత్రిత్వశాఖ ఉండాల్సిన అవసరం లేదని ఆయన అన్నారు. అయితే వ్యవసాయం, కుటుంబ నియంత్రణ మున్నగు విషయాలలో విధానాలు రూపొందించడంలో కేంద్రం అజమాయిషీ అవసరమని ఆయన అన్నారు

ప్రస్తుత ఆర్థిక పరిస్థితిలో జాతీయకరణ విధానాన్ని ఎక్కువగా అమలు చేయడం మంచిది కాదని శ్రీ అశోక్ మెహతా హెచ్చరించారు.

జాతీయకరణ విధానాన్ని రద్దుచేయవలసిన అవసరం ప్రస్తుతం లేనప్పటికీ. దీనిని ఎక్కువగా అమలుచేయడం కూడా మంచిది కాదని ఆయన అన్నారు.

కేరళ ఆహారమంత్రి రాజీనామా వార్తఖండన

కొచ్చిన్, జూలై 17 (యు ఎన్. ఐ)

కేరళ ఆహారశాఖ మంత్రి శ్రీ పాల్ మజీ తన పదవికి రాజీనామా ఇచ్చారన్న వారను పదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఏ కె ఆంటోనీ ఖండించారు ఆహార సమస్యను పరిష్కరించే కృషిలో తాను ఎదుర్కొంటున్న చిక్కులను వివరిస్తూ శ్రీ పాల్‌మజీ తనకు వ్యక్తిగతంగా ఒక లేఖ వ్రాసారని శ్రీ ఆంటోనీ చెప్పారు ఈ ఉత్తరంలోని విషయాలు చెప్పడానికి ఆయన నిరాకరించారు

కాంగ్రెసులోని వివిధ విభాగాలు సమన్వయంతోకలసి పనిచేస్తున్నాయనీ సమస్యలపై భేదాభిప్రాయాలు ఉంటే పరస్పర చర్చల ద్వారా పరిష్కరించుకోవచ్చునని ఆయన అన్నారు

24 వసంయుక్త వారం



రోజూ 2-30, 6-00, 9-30
బసంత్
భాస్కర్ నాగేశ్వర్
నల్గొండ కొత్తగూడెం
కృష్ణమహల్ దిల్‌కుష్
నాగార్జునసాగర్ బోధన్

పై వాహక జీవితాన్ని ఆరోగ్య పదంగానూ సంతోష పదంగానూ గడుపుటకు మార్గదర్శకులు

శాస్త్రీయ పద్ధతిలో శస్త్రచికిత్స లేకుండా పూర్ణ ఆరోగ్యాన్ని పొందుటకు పేర్కొన్న ప్రేవలిస్తున్నం పదించండి. 22సంవత్సరాల అనుభవం
డాక్టరాయ్ గవర్నమెంట్ డిప్లమా పొందిన వరమూల బలహీనత చికిత్స ద్వారా నయం చేసుకొని మీ పై వాహక జీవితాన్ని సుఖవంతము కేసుకోవండి వరమూల బలహీనతమందుల ద్వారా గాక ఎలక్ట్రిక్ చికిత్సవల్ల కూడా నయం చేయబడును సంప్రదించువేళలు ఉ॥ 8-00 నుండి 1-00 గంటలు సా॥ 4-00 నుండి రాత్రి 9-30వరకు

రాయ్ మెడికల్ హాల్ ESTD. 1950
(మొదటి అంతస్తు బియాండ్ మేరిరోడ్ మనోహర్ టాకీసువద్ద)
సికింద్రాబాద్ ఫోన్ 72184

ఫ్యారడైజ్-సికిందరాబాద్
అభినేత్రిసావిత్రి చలనచిత్రోత్సవం
నేడు: 10-45 గం.లకు
పారిజాత వారి
కలసివుంటే కలదుసుఖం
ఎన్. టి ఆర్ సావిత్రి.
దర్శకత్వం: చాణక్య
రేపు
బాబూమూవీస్ వారి
రజతోత్సవ చిత్రం
మూగమనసులు
దర్శకత్వం: ఆదుర్తి

(R-6376)

7వ సంయుక్తవారం

రోజూ 2-30, 6-00, 9-30
సుదర్శన్
శ్రీరామా భారత్
వరంగల్ కరీంనగర్
రామాటాకీస్ విక్టరీటాకీస్
కొత్తగూడెం సిద్దిపేట
గోపాలకృష్ణకళామందిర్
కర్నూలు

విజయవంతమైన 4వ సంయుక్త వారం
రోజూ 3 ఆటలు: 2-45, 6-15, 9-30.

శాంతి-ఎయిర్‌కూల్డు, హైదరాబాద్ రాజేశ్వర్-సికిందరాబాద్
రాజరాజేశ్వరి వరంగల్ అంబే ఖమ్మం ప్రభాత్-నిజామాబాద్
అడ్వాన్స్ బుకింగ్
"శాంతి"లో రోజూ మ॥ 12-00 గంటల నుండి 2 గంటల వరకు మరల సా॥ 4 గంటల నుండి 6 గంటల వరకు విక్రయగతికి కలదు
రాజేశ్వర్‌లో ఆటల సమయములలో గలదు

శుక్రవారం 20 వ తేదీ బ్రహ్మాండమైన విడుదల
శుక్రవారం 20వ తేదీ నుండి ఆదివారం 22వ తేదీ వరకు రోజూ 4 ఆటలు
"సుదర్శన్"లో రోజూ ఉ॥ 11-00, 2-30, 6-15, 9-30
"అంజలి"లో రోజూ ఉ॥ 10-30, 2-30, 6-15, 9-30



సుదర్శన్-ఎయిర్‌కూల్డ్, హైదరాబాద్ శ్యామ్-భైరతాబాద్, హైదరాబాద్ అంజలి-సికిందరాబాద్
కాకతీయ-వరంగల్ సుందర్-ఖమ్మం అశోక్-నిజామాబాద్
అడ్వాన్స్ బుకింగ్
"సుదర్శన్"లో రోజూ ఉ॥ 11 గంటల నుండి మ॥ 1 గంట వరకు మరల సా॥ 4 గంటల నుండి 6 గంటల వరకు విక్రయగతికి కలదు
"అంజలి"లో ఆటల సమయములలో గలదు

Printed by K. R. Pattabhiram B.A. for the Proprietor of The Deccan Chronicle Press 36 Sarojini Devi Road Secunderabad Managing Editor & Publisher: K. R. Nandagopal L.M.E.E. Editor Gora Sastry